




epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 162 | 05-09-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00


# ఆ పోస్టులతో మాకు సంబంధం లేదు

తన పేరుతో సర్క్యులేట్ అవుతున్న పోస్టులను ఖండించిన కొండా సురేఖ

క్రమశిక్షణ చర్యల కింద కేబినెట్ నుంచి సురేఖకు ఉద్వాసన

కుమార్తె వ్యాఖ్యలపై ఇచ్చిన షోకాజ్ నోటీసుతో మొదలైన వివాదం

అధిష్ఠానాన్ని బ్లాక్ మెయిల్ చేసి తనను తొలగించారని రేవంత్ రెడ్డిపై ఆరోపణ

కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేసిన మాజీ మంత్రి

హైదరాబాద్,

తెలంగాణ కేబినెట్ నుంచి ఉద్వాసనకు గురైన కొండా సురేఖ, తన పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తన కుటుంబానికి సంబంధం లేని కొన్ని పోస్టులు వివిధ సోషల్ మీడియా వేదికలపై సర్క్యులేట్ అవుతున్నాయని, వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని శుక్రవారం ఆమె 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. "త్వరలో బిగ్ అప్‌డేట్", "నిరీక్షణకు తెరపడనుంది" వంటి వ్యాఖ్యలతో ఉన్న పోస్టులు తన దృష్టికి వచ్చాయని, వాటిని ఎవరూ నమ్మవద్దని కోరారు. తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల వివరాలను సైతం ఆమె పంచుకున్నారు. మంత్రి పదవి నుంచి తనను తొలగించిన మరుసటి రోజే ఈ ప్రచారం జరగడం గమనార్హం.

క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం పొందిన తర్వాతే సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. గత రెండు, మూడు రోజులుగా ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌లతో సహా రాష్ట్ర నాయకత్వంతో అధిష్ఠానం జరిపిన సంప్రదింపుల తర్వాత ఈ చర్యలు తీసుకున్నారు.గత నెలలో వరంగల్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేశారు. సీఎం కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు కూడా చేశారు.





## కాంగ్రెస్‌లో అచ్చ, పచ్చ లేవు.. రేవంత్‌పై విమర్శలు చేస్తే సహించం: గుండు సుధారాణి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమన్న సుధారాణి రాష్ట్రంలో అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ అంటూ ఎలాంటి వర్గాలు లేవని... పార్టీలో ఉన్న వారంతా ఒకే జెండా, ఒకే సిద్ధాంతం ప్రాతిపదికగా పనిచేస్తున్నారని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) నూతన చైర్‌పర్సన్ గుండు సుధారాణి స్పష్టం చేశారు. బీసీ వర్గానికి చెందిన తనకు ఊహించని విధంగా 'కుడా' చైర్‌పర్సన్ స్థానాన్ని కట్టబెట్టి గౌరవించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్ఠానానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఇదే సమయంలో బర్తరఫ్‌కు గురైన మాజీ మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మితల వైఖరిపై సుధారాణి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం సోషల్ మీడియాలో పబ్లిసిటీ పొంది హైలైట్ అవ్వాలనే ఉద్దేశంతోనే కొండా సుస్మిత ఆధారాలు లేని, అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని రాజకీయ పార్టీలు తిరిగి మళ్లీ కాంగ్రెస్ గూటికి వచ్చింది కొండా కుటుంబం కాదా? అని ప్రశ్నించారు.

# రైతుల జీవితాలతో రేవంత్ రెడ్డి ఆడుకుంటున్నారు..



2

ప్రజలే కేంద్ర బిందువుగా కేసీఆర్ పాలన..

భూములే కేంద్ర బిందువుగా రేవంత్‌రెడ్డి పాలన

భూముల చుట్టూ రేవంత్‌రెడ్డి తిరుగుతున్నారు.

ఉన్న భూములను కబ్జా పెడుతోంది.

నోటి కాడి బువ్వ లాక్కోవడమేనా ఇందిరమ్మ రాజ్యం..

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

రైతుల జీవితాలతో సీఎం రేవంత్‌రెడ్డి ఆడుకుంటున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఈరోజు (శుక్రవారం) కొమురం భీం జిల్లాలోని కౌటాల రైతు సదస్సులో మాజీ మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. సిర్పూర్ నియోజకవర్గంలో 42వేల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నాయని ప్రస్తావించారు.

## సిఎంకు ఎవరినీ బ్లాక్ మెయిల్ చేయాల్సిన అవసరం లేదు: మహేష్ గౌడ్



2

## విశ్వాసానికి ప్రతిబింబం..

## మెలోనికి మోదీ అభినందనలు

ఇటలీ రాజకీయ చరిత్రలో ప్రధాని జార్జియా మెలోని నూతన అధ్యాయాన్ని లిఖించారు. రెండో ప్రపంచ యుద్ధం (గ్రాశీర్-ఘుతీ) తర్వాత ఇటలీలో అత్యంత సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా పాలించిన ప్రధానమంత్రిగా ఆమె రికార్డు సృష్టించారు. 1,413 రోజుల పాటు నిరంతరంగా పదవిలో కొనసాగడం ద్వారా, గతంలో సిల్వియో బెర్లుస్కోనీ నేతృత్వంలోని ప్రభుత్వం (2001-2005) పేరిట ఉన్న 1,412 రోజుల రికార్డును మెలోని దాటేశారు. ఈ చరిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనికి సోషల్ మీడియా వేదికగా (శ) ప్రత్యేక అభినందనలు తెలిపారు. 'ఇటలీ యుద్ధానంతర చరిత్రలో అత్యధిక కాలం నిరంతరాయంగా పనిచేసిన ప్రధానమంత్రిగా నిలిచిన నా మిత్రురాలు, ప్రధానమంత్రి మెలోనికి అభినందనలు.

2



## నేపాల్ టన్నెల్స్‌లో

## రెస్క్యూ ఆపరేషన్స్..

నేపాల్‌లో వరదల కారణంగా టన్నెల్స్‌లో చిక్కుకుపోయిన వారికోసం రెస్క్యూ ఆపరేషన్స్ ముమ్మరంగా కొనసాగుతున్నాయి. తాజాగా, రెస్క్యూ సిబ్బంది త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ టన్నెల్ నుంచి ఇద్దరు వ్యక్తులను ప్రాణాలతో బయటకు తీశారు. నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీకి చెందిన మెకానిల్ ఫోర్‌మ్యాన్ 30 ఏళ్ల షా, త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ 45 ఏళ్ల అమిర్ మహర్జన్‌లను టన్నెల్స్ నుంచి రక్షించారు. వరదల కారణంగా టన్నెల్స్‌లో బురదలో చిక్కుకుపోయిన ఆ ఇద్దరూ 9 రోజుల తర్వాత ప్రాణాలతో బయటపడ్డంతో అధికారుల్లో ఆశలు మొదలయ్యాయి.

2

## రాష్ట్ర రైతులకు సాగునీళ్లు, కరెంట్ ఇవ్వడం లేదు: జగదీష్ రెడ్డి

హైదరాబాద్:

సిఎం రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల పరిపాలనలో మహిళా మంత్రిని బర్తరఫ్ చేశారని బిఆర్ఎస్ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ ఆందోళనలు చేస్తుందని, బిఆర్ఎస్ నిరసన కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. భూములను నిషేధిత జాబితాలో పెట్టి బెదిరిస్తున్నారని విమర్శించారు. ధరణి పేరుతో ఒక్కరు కూడా పైరవీలు చేయలేదని, కానీ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పైరవీ కారులు ఉన్నారని తెలియజేశారు.

## నేను సీఎం కావాలని అనుకుంటున్నా.. ఆ పదవికి గౌరవం ముఖ్యం: కవిత

2



తెలంగాణ రాజకీయాల్లో తన రాజకీయ లక్ష్యాలపై కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తాను సీఎం కావాలని అనుకుంటున్నానని స్పష్టం చేసిన ఆమె.. ముఖ్యమంత్రి పదవి కేవలం అధికార హోదా కాదని, ఆ పదవికి గౌరవం, హుందాతనం ఎంతో ముఖ్యమని అన్నారు.

## కూకట్‌పల్లి జేఎన్టీయూలో ఘర్షణ.. అదుపులో 8 మంది విద్యార్థులు: డీసీపీ

2



# కేఆర్ఎంబీ భేటీలో తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై కుదరని ఏకాభిప్రాయం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశం ఈరోజు (శుక్రవారం) జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించామని తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు. అయితే, నీటి పంపకాలపై ఏకాభిప్రాయం కుదరలేదని తెలిపారు. సెప్టెంబర్ నాలుగో వారంలో మరోసారి భేటీ కావాలని నిర్ణయించామని వెల్లడించారు. తాగునీటిపై సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో 50:50 వాటా కావాలని కోరామని ఈఎన్సీ రమేశ్ బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 66:34 వాటా లెక్కన పంపిణీ చేయాలని డిమాండ్ చేసిందని అన్నారు. ఏపీ డిమాండ్‌ను తెలంగాణ వ్యతిరేకించిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే పోతిరెడ్డిపాడు నుంచి ఏపీ నిబంధనలకు విరుద్ధంగా నీళ్లను తీసుకుపోతోందని తెలిపారు. మొత్తం తెలంగాణ 200 టీఎంసీలు - ఏపీ 100 టీఎంసీలను అడిగిందని చెప్పారు. ప్రస్తుతం కేఆర్ఎంబీ పరిధిలో 142 టీఎంసీలు ఉన్నాయని ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు.




### ఈ భేటీ అసంతృప్తిగా ముగిసింది: ఏపీ ఈఎన్సీ నరసింహా మూర్తి

కేఆర్ఎంబీ త్రిమెన్ కమిటీ భేటీ అసంతృప్తిగా ముగిసిందని ఏపీ ఈఎన్సీ నరసింహా మూర్తి తెలిపారు. నాగార్జున సాగర్‌లో తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి కోసం నీళ్లను వాడుతుందని.. వాటిని వెంటనే నిలిపివేయాలని కోరామని అన్నారు. డ్రింకింగ్ వాటర్ వాటా 66:34 శాతం కేటాయింపులు జరపాలని ఏపీ కోరిందని చెప్పారు. 66:34శాతం వాటా ప్రకారం 97 టీఎంసీలు విడదల చేయాలని కోరారు. 66:34 శాతం వాటాకు తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం చెప్పిందని ఏపీ ఈఎన్సీ నరసింహ మూర్తి ప్రస్తావించారు. డ్రింకింగ్ వాటర్ వాటా 104 టీఎంసీలు ఏపీకి కావాలని కోరామని.. తెలంగాణ 200 టీఎంసీలు అడిగిందని తెలిపారు. పోతిరెడ్డిపాడు ఇతర ప్రాజెక్ట్‌ల నుంచి వాటా మేరకే నీళ్లను వాడుతున్నామని ఏపీ ఈఎన్సీ నరసింహ మూర్తి పేర్కొన్నారు.

## ఇండిగో విమానానికి త్రుటిలో తప్పిన ప్రమాదం

శ్రీనగర్,

ముంబై- శ్రీనగర్ ఇండిగో విమానానికి శుక్రవారం త్రుటిలో ప్రమాదం తప్పింది. శ్రీనగర్ విమానాశ్రయంలో ల్యాండయిన ఇండిగో విమానం.. విజువల్ డాకింగ్ గైడెన్స్ సిస్టమ్స్ (వీడీజీఎస్) స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ విమానాన్ని పార్కింగ్ బేలో నిలుపుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ మేరకు ఇండిగో సంస్థ వెల్లడించింది. ఆ సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారని తెలిపింది. వారిలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని పేర్కొంది. విమానంలోని మ్యానువల్ మెట్లను ఉపయోగించి వారందరినీ కిందికి దింపినట్లు వివరించింది. ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్లు స్పష్టం చేసింది. నివేదిక వచ్చిన తర్వాత ఈ ఘటనకు కారణం తెలుస్తుందని ఇండిగో సంస్థ తెలిపింది. ఈ రోజు ఉదయం నవీ ముంబై నుంచి బయలుదేరిన ఈ విమానం 9.02 గంటలకు శ్రీనగర్ ఎయిర్ పోర్టులో ల్యాండయింది. అయితే ఈ విమానాశ్రయం నుంచి విమానాల రాకపోకల యథావిధిగా కొనసాగుతోన్నాయని అధికారులు తెలిపారు.

## విశ్వాసానికి ప్రతిబింబం.. మెలోనికి మోదీ అభినందనలు

ఢిల్లీ,

ఇటలీ రాజకీయ చరిత్రలో ప్రధాని జార్జియా మెలోని నూతన అధ్యాయాన్ని లిఖించారు. రెండో ప్రపంచ యుద్ధం (గ్రాశీర్-ఘుతీ) తర్వాత ఇటలీలో అత్యంత సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా పాలించిన ప్రధానమంత్రిగా ఆమె రికార్డు సృష్టించారు. 1,413 రోజుల పాటు నిరంతరంగా పదవిలో కొనసాగడం ద్వారా, గతంలో సిల్వియో బెర్లుస్కోనీ నేతృత్వంలోని ప్రభుత్వం (2001–2005) పేరిట ఉన్న 1,412 రోజుల రికార్డును మెలోని దాటేశారు. ఈ చరిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనికి సోషల్ మీడియా వేదికగా (శ) ప్రత్యేక అభినందనలు తెలిపారు. 'ఇటలీ యుద్ధానంతర చరిత్రలో అత్యధిక కాలం నిరంతరాయంగా పనిచేసిన ప్రధానమంత్రిగా నిలిచిన నా మిత్రురాలు, ప్రధానమంత్రి మెలోనికి అభినందనలు. ఈ మైలురాయి ఆమె నాయకత్వంపై ఇటలీ ప్రజలకు ఉన్న నమ్మకానికి, విశ్వాసానికి ప్రతిబింబం' అని ప్రధాని మోదీ శలో పోస్ట్ చేశారు. దౌత్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడంలో మెలోని వ్యూహాత్మక సహకారాన్ని నొక్కిచెబుతూ ప్రధాని మోదీ.. 'భారత్–ఇటలీ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఆమె స్నేహం కూడా కీలక పాత్ర పోషించింది. మన ఇరు దేశాల ప్రజల కోసం ఒక సుసంపన్నమైన భవిష్యత్తును నిర్మించడానికి, మన సన్నిహిత సహకారాన్ని కొనసాగించడానికి ఎదురుచూస్తున్నాను'. రాబోయే సంవత్సరాల్లో ఆమె నిరంతర విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని మోదీ తన శుభాకాంక్షల సందేశంలో పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత గత 80 ఏళ్లలో దాదాపు 68 ప్రభుత్వాలు మారిన ఇటలీ రాజకీయాల్లో, ఒక ప్రభుత్వం పూర్తికాలం స్థిరంగా కొనసాగడం అత్యంత అరుదైన విషయం. అటువంటి రాజకీయ వాతావరణంలో అక్టోబర్ 2022లో ఇటలీ తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మెలోని, అత్యంత స్థిరమైన పాలనను అందిస్తూ ఈ మైలురాయిని చేరుకున్నారు.

## నేపాల్ టన్నెల్స్‌లో రెస్క్యూ ఆపరేషన్స్..

### 9 రోజుల తర్వాత ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు సిబ్బంది..

ఇంటర్‌నెట్ డెస్క్:

నేపాల్‌లో వరదల కారణంగా టన్నెల్స్‌లో చిక్కుకుపోయిన వారికోసం రెస్క్యూ ఆపరేషన్స్ ముమ్మరంగా కొనసాగుతున్నాయి. తాజాగా, రెస్క్యూ సిబ్బంది త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ టన్నెల్ నుంచి ఇద్దరు వ్యక్తులను ప్రాణాలతో బయటకు తీశారు. నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీకి చెందిన మెకానిల్ ఫోర్‌మ్యాన్ 30 ఏళ్ల షా, త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ 45 ఏళ్ల అమిర్ మహర్జన్‌లను టన్నెల్స్ నుంచి రక్షించారు. వరదల కారణంగా టన్నెల్స్‌లో బురదలో చిక్కుకుపోయిన ఆ ఇద్దరూ 9 రోజుల తర్వాత ప్రాణాలతో బయటపడ్డంతో అధికారుల్లో ఆశలు మొదలయ్యాయి. నేపాల్ వ్యాప్తంగా 12 హైడ్రోపవర్ ప్రాజెక్ట్స్‌లో పని చేసే 900 మంది వరదల్లో గల్లంతయ్యారు. దాదాపు 500 మంది టన్నెల్స్‌లో చిక్కుకుపోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ టన్నెల్ నుంచి ఇద్దరు వ్యక్తులు ప్రాణాలతో బయటపడ్డంతో.. మిగిలిన వారు కూడా క్షేమంగా ఉండే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బయటకు వచ్చే సమయానికి ఇద్దరి చేతులు, కాళ్లకు గాయాలు ఉన్నాయని అధికారులు మీడియాకు తెలిపారు. టన్నెల్స్‌లో పాకటం కారణంగా వారికి గాయాలు అయి ఉండొచ్చని అన్నారు. త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ అమిర్ మహర్జన్ సోదరుడు మీడియాతో మాట్లాడుతూ.. 'నాకెంతో సంతోషంగా ఉంది. గాల్లో తేలిపోతున్నట్లుగా ఉంది' అంటూ సంతోషం వ్యక్తం చేశాడు.

## 'బిగ్ అప్డేట్ కమింగ్ సూన్'.. కొండా సురేఖ పోస్ట్ వైరల్

హైదరాబాద్,

మంత్రి పదవి నుంచి తొలగించిన తర్వాత ఫేస్‌బుక్ వేదికగా మాజీ మంత్రి కొండా సురేఖ పెట్టిన తాజా పోస్ట్ వైరల్‌గా మారింది. 'బిగ్ అప్డేట్ కమింగ్ సూన్' అంటూ ఆమె పెట్టిన పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశమైంది. తెలంగాణలో కొండా సురేఖ బర్తరఫ్ అంశం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. కొండా సురేఖ బర్తరఫ్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోద ముద్ర వేయగా.. సిఫారసు లేఖను గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి పంపించారు. ఈ మేరకు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగిస్తూ గవర్నర్ పేరుతో గెటిట్ నోటిఫికేషన్ కూడా విడుదలైంది. బర్తరఫ్ తర్వాత కొండా సురేఖ భవితవ్యంపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఫేస్‌బుక్‌లో సురేఖ పెట్టిన ఓ పోస్ట్ వైరల్‌గా మారింది. 'ది వెయిట్ ఈజ్ ఆల్మోస్ట్ ఓవర్. ఏ బిగ్ అప్డేట్ కమింగ్ సూన్. స్టే ట్యూన్ తెలంగాణ' అంటూ ఫేస్‌బుక్‌లో కొండా సురేఖ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ అనంతరం నిన్న(గురువారం) మీడియాతో మాట్లాడిన సురేఖ.. కాంగ్రెస్ పార్టీని వీడనని, ఎమ్మెల్యేగా కొనసాగుతానని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆమె పెట్టిన పోస్ట్‌తో.. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతారా? లేదా? అనే సందేహాలను వ్యక్తం చేస్తున్న పరిస్థితి. అంతేకాకుండా పార్టీలో కొనసాగడంపై కొండా కుటుంబం సందిగ్ధంలో ఉన్నట్లు తెలుస్తోంది. నిన్నటి నుంచి కేడర్‌తో కొండా ఫ్యామిలీ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కాంగ్రెస్‌లో కొనసాగడంపై కొండా సురేఖ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



## రైతుల జీవితాలతో రేవంత్ రెడ్డి ఆడుకుంటున్నారు..

ప్రజలే కేంద్ర బిందువుగా కేసీఆర్ పాలన..

భూములే కేంద్ర బిందువుగా రేవంత్‌రెడ్డి పాలన

భూముల చుట్టూ రేవంత్‌రెడ్డి తిరుగుతున్నారు.

ఉన్న భూములను కబ్జా పెడుతోంది.

నోటి కాడి బువ్వ లాక్కోవడమేనా ఇందిరమ్మ రాజ్యం..

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

కొమురం భీం జిల్లా,

రైతుల జీవితాలతో సీఎం రేవంత్‌రెడ్డి ఆడుకుంటున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఈరోజు (శుక్రవారం) కొమురం భీం జిల్లాలోని కౌటాల రైతు సదస్సులో మాజీ మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. సిర్పూర్ నియోజకవర్గంలో 42వేల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నాయని ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి పేదల ఉసురు పోసుకుంటున్నారని ఆగ్రహించారు. నాడు కేసీఆర్ భూములిస్తే... రేవంత్‌రెడ్డి ఆ భూములు లాక్కుంటున్నారని దుయ్యబట్టారు. నిషేధిత జాబితాలోని రైతన్నలకు ఎలాంటి పథకాలు వర్తించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### ప్రజలే కేంద్ర బిందువుగా కేసీఆర్ పాలన..

'ప్రజలే కేంద్ర బిందువుగా కేసీఆర్ పాలన చేశారని.. భూములే కేంద్ర బిందువుగా రేవంత్‌రెడ్డి పాలన కొనసాగుతోంది. లక్షలాది ఎకరాలు, ఇల్లు, ప్లాట్లను నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బంది పెడుతున్నారు. సూర్యుడు చుట్టూ భూమి తిరుగుతుంటే... భూముల చుట్టూ రేవంత్‌రెడ్డి తిరుగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పట్టాలివ్వాలే కానీ ఉన్న భూములను కబ్జా పెడుతోంది. ఈ ప్రభుత్వమే ప్రజల భూములను కబ్జా పెట్టింది. రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో కూర్చొని కబ్జాదారులను అవమానిస్తున్నారు. ఒక్క ఎకరం కూడా నిషేధిత జాబితాలో పెట్టలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అంటున్నారు. రేవంత్‌రెడ్డి, పొంగులేటి చెబితే కలెక్టర్లు నిషేధిత భూముల జాబితా పంపించారని... అప్పుడెమో పొంగులేటి సారీ అని ఈజీగా చెబుతున్నారు. ప్రజల బాధను ఆయన చూసి మాట్లాడాలి' అని హరీశ్‌రావు హితవు పలికారు.

### ప్రజల నోటి కాడి బువ్వ లాక్కోవడమేనా ఇందిరమ్మ రాజ్యం..

'15లక్షల ఎకరాల భూములను 22ఏ లో పెట్టి సారీ అని చెప్పి తప్పించుకోలేరు. ప్రజల నోటి కాడి బువ్వ లాక్కోవడమేనా ఇందిరమ్మ రాజ్యం. కలెక్టర్లు, అధికారులు, ప్రజలను ఇబ్బంది పెడితే.. బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే ఎవరిని వదిలిపెట్టం. బేషరతుగా నిషేధిత జాబితాలోని భూములను పట్టా భూములుగా మార్చాలి. ప్రజలకు, రైతులకు న్యాయం జరిగే వరకు ఊరుకునేది లేదు. రాష్ట్రంలోని కాంట్రాక్టర్లు కూడా టెండర్ వేయట్లేదు. రేవంత్‌రెడ్డికి 15 శాతం కమీషన్ ఇవ్వాల్సి వస్తోందని కాంట్రాక్టర్లు టెండర్ వేయడం లేదు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భార్య కూడా 15శాతం కమీషన్ అడుగుతుంది. అందుకే టెండర్ వేయడానికి ఒక్కరూ కూడా ముందుకు రావట్లేదు. వెయ్యి రోజుల పాలనలో ఏ ఒక్క పని కూడా సరిగ్గా చేయలేదు' అని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సిఎంకు ఎవరినీ బ్లాక్ మెయిల్ చేయాల్సిన అవసరం లేదు: మహేష్ గౌడ్

ఢిల్లీ:

కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరం అని.. టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కేబినెట్ విస్తరణ ఇప్పుడు అంశమే కాదని అన్నారు. కొండా సురేఖ ఎపిసోడ్ పై మహేష్ గౌడ్ స్పందిస్తూ..ఆయన మీడియాతో మాట్లాడుతూ..మాట్లాడేందుకు పార్టీలోనే ఎన్నో వేదికలు ఉన్నాయని, క్రమశిక్షణ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు. కూతురు చేసిన వ్యాఖ్యలను కొండా సురేఖ ఎప్పుడో ఖండించి ఉండాల్సిందని, ఖండించకపోవడం వల్లే ఎఐసిసి తీవ్రంగా పరిగణించిందని తెలియజేశారు. భవిష్యత్తులో బిసిలకు పెద్దపీట వేసే ఆలోచన హైకమాండ్ కు ఉందని, నివేదిక ఆధారంగానే హైకమాండ్ యాక్షన్ తీసుకుందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలలో జరగాల్సిన చర్చలే ఇప్పుడు కీలకమని, సిఎం రేవంత్ రెడ్డికు ఎవరినీ బ్లాక్ మెయిల్ చేయాల్సిన అవసరం లేదని అన్నారు. బహిరంగంగా మాట్లాడటం క్షమించరాని తప్పు అని సూచించారు. పార్టీలో కొండ సురేఖ కొనసాగాలని తాము కోరుకుంటున్నాం మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌లో ఎక్కడా వర్గ పోరు లేదు: మంత్రి వివేక్ వెంకటస్వామి

మంచిర్యాల,

కాంగ్రెస్‌లో ఎక్కడా వర్గ పోరు లేదని తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యానించారు. నేతలు అందరం కాంగ్రెస్ బలోపేతం కోసమే పని చేస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు (శుక్రవారం) మంచిర్యాలలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వేయి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని తెలిపారు.

### ఆ జీవోను పున:పరిశీలన చేస్తున్నాం..

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేక పోయిన తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. 22ఏ భూముల సమస్య గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ పుణ్యమేనని, ఆ జీవోను పున:పరిశీలన చేస్తున్నామని వెల్లడించారు. రైతులకు ఇబ్బందులు ఎదురైతే పరిష్కరిస్తామని మాటిచ్చారు. బీఆర్‌ఎస్ పాలనలో ఏం జరిగిందో ప్రజలందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ఎందుకు కుగిందనే విషయంపై హరీశ్‌రావు ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి వివేక్ వెంకటస్వామి డిమాండ్ చేశారు.

## నేను సీఎం కావాలని అనుకుంటున్నా.. ఆ పదవికి గౌరవం ముఖ్యం: కవిత

హైదరాబాద్,

తెలంగాణ రాజకీయాల్లో తన రాజకీయ లక్ష్యాలపై కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తాను సీఎం కావాలని అనుకుంటున్నానని స్పష్టం చేసిన ఆమె.. ముఖ్యమంత్రి పదవి కేవలం అధికార హోదా కాదని, ఆ పదవికి గౌరవం, హుందాతనం ఎంతో ముఖ్యమని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూ.. ఇకపై 'తుగ్లక్ చర్యలు' అని చెప్పాల్సిన అవసరం లేదని, 'రేవంత్‌రెడ్డిలా ఉన్నావ్' అంటే చాలని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తన రాజకీయ ప్రత్యర్థులపై కూడా కవిత తీవ్రస్థాయిలో స్పందించారు. దమ్ముంటే హరీశ్‌రావు భార్య తనపై పోటీ చేయాలని సవాల్ విసిరారు. తనపై ఎవరో ఒకరు పోటీ చేయడం తప్పదని, అవసరమని భావిస్తే హరీశ్‌రావు రాజకీయాలను పక్కనపెట్టి తన భార్యను రాజకీయాల్లోకి తీసుకురావచ్చని వ్యాఖ్యానించారుతాను గతంలో హరీశ్‌రావుపై పోటీ చేస్తానని చెప్పిన మాట వాస్తవమేనని కవిత గుర్తుచేశారు. అయితే.. ఇప్పుడు హరీశ్‌రావు భార్య తనపై పోటీచేస్తే స్వాగతిస్తానని స్పష్టం చేశారు. తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధమే అన్నారు.

## కూకట్‌పల్లి జేఎన్టీయూలో ఘర్షణ.. అదుపులో 8 మంది విద్యార్థులు: డీసీపీ

హైదరాబాద్,

కూకట్‌పల్లి జేఎన్టీయూ హాస్టల్‌లో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో 8 మంది విద్యార్థులను అదుపులోకి తీసుకున్నామని డీసీపీ రితిరాజ్ వెల్లడించారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారని తెలిపారు. వారి కోసం గాలిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల ఘర్షణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లిలో డీసీపీ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. గురువారం జేఎన్టీయూలో విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో డయల్ 100కి ఫోన్ చేస్తే.. పోలీసులు వెళ్లి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారని అన్నారు. మళ్లీ అర్ధరాత్రి 2:30కి రెండు వర్గాల విద్యార్థులు ఘర్షణకు దిగారని వివరించారు. దాంతో ఓ విద్యార్థికి గాయాలయ్యాయని పేర్కొన్నారు. తొలుత ఓ అమ్మాయికి సమస్య వస్తే.. ఆమె తన స్నేహితుడికి ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకుంటున్న సమయంలో గొడవ పెరిగి గ్రూప్ తగాదాగా మారిందని డీసీపీ రితిరాజ్ చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై కాలేజీ ప్రిన్సిపాల్, వార్డెన్‌తో మాట్లాడతామని అన్నారు. అయితే ఓ విద్యార్థి మద్యం మత్తులో ఉన్నాడని గుర్తు చేశారు. అతడు మద్యం బయట తాగి వచ్చాడా?.. లేకుంటే హాస్టల్ లోపల తాగాడా? అనే దానిపై ఆరా తీస్తున్నామని కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ చెప్పారు.

# ఐక్యంగానే ఉన్నాం

### -మరింత సంక్షేమం దిశగా పాలన
### -సురేఖ తొలగింపు బాధే కానీ తప్పదు
### -కార్పోరేషన్లో జూబ్లీహిల్స్ తరహా వ్యూహం
### -జర్నలిస్టుల సంక్షేమానికి కృషి
### -ఐజెయు మీట్ ద ప్రెస్ లో కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం ,కాంగ్రెస్ పార్టీలో వర్గాలు లేవని భిన్నాభిప్రాయాలు ఉన్నా ఐక్యంగా పనిచేస్తున్నామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. పాత, కొత్త అనే బేధం లేకుండా అందరిని కలుపుకుపోతూ సమర్థులైన వారికి అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. సిటీ కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం టియుడబ్ల్యూజె (ఐజెయు) ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్లో మీట్ ద ప్రెస్ నిర్వహించారు. టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు సమన్వయకర్తగా వ్యవహరించగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ జిల్లాలో ముగ్గురు మంత్రుల మధ్య ఐక్యత లేదని లక్షణరేఖలు గీసుకుని పనిచేస్తున్నారన్న ప్రశ్నకు సత్యనారాయణ స్పందిస్తూ అది ప్రచారం మాత్రమేనని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంత్రులు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని కాంగ్రెస్ కార్యాలయానికి సైతం ముగ్గురు మంత్రులు వస్తున్నారని కార్యక్రమాలను సమన్వయం చేస్తున్నారని ఆయన తెలిపారు. కొండా సురేఖ తొలగింపు బాధకరమేనని ఓబిసి బిడ్డగా ఆమె తొలగింపు పట్ల ఆవేదన ఉన్నా ప్రస్తుత పరిస్థితులు తొలగింపుకు కారణమైన అంశాల పట్ల కాంగ్రెస్ అధి నాయకత్వంతో ఏకీభవిస్తున్నానని సత్యనారాయణ తెలిపారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి




మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందిస్తూ ప్రభుత్వాలు మారినా పాలనకు సంబంధించిన అంశాలు కొనసాగుతాయని రాజీవ్ సాగర్ పేరుతో కాంగ్రెస్ పార్టీ గోదావరిపై ఎత్తిపోతలు ప్రారంభించిందని దాని పేరు మార్చి సీతారామ పేరుతో బిఆర్ఎస్ కొనసాగించిందని దానిని కాంగ్రెస్ పార్టీ పూర్తి చేస్తుందన్నారు. సీతారామ పట్ల నిర్లక్ష్యం లేదని గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మంజిల్లాకు అందించడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ లోటు బడ్జెట్తో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రారంభమైందని బిఆర్ఎస్ ఉద్యోగుల వేతనాలు ఇవ్వలేక పదవీ విరమణ గడువును పొడిగించిందని, రీయంబర్స్మెంట్ పెండింగ్లో ఉంచిందని బిఆర్ఎస్ తప్పులను కాంగ్రెస్ పార్టీ సరిచేస్తూ పాలనను గాడిలో పెడుతుందన్నారు. 22ఏ పై అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ అధికారుల తప్పిదాల కారణంగా సమస్య తలెత్తిందని దానిని వీలైనంత మేర రైతాంగానికి నష్టం జరగని రీతిలో పరిష్కారం ఉంటుందని కేటీఆర్, హరీష్ రావులు బిఆర్ఎస్ పార్టీ దానిని రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాల అమలులో విఫలమైందన్న మీడియా ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని సత్యనారాయణ తెలిపారు. మరో రెండేళ్ల సమయం ఉందని ఈ రెండేళ్ల కాలంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు వ్యవసాయం, విద్య, వైద్య రంగాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తుది బిల్లులకు సంబంధించి సత్వర చెల్లింపులు జరిగేవిధంగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ముగ్గురు మంత్రులతో తనకు సఖ్యత ఉందని డిసిసి నిర్వహిస్తున్న ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు వివిధ శాఖల ద్వారా సమన్వయం చేస్తున్నామన్నారు. కార్పోరేషన్ ఎన్నికలపై కదిలిక లేదన్న మీడియా ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తరహా వ్యూహాన్ని ఖమ్మంలో అమలు చేస్తామని బిఆర్ఎస్ తమకు సరైన పోటీ కాదన్నారు. మాకు ప్రచారానికి పది రోజులు చాలునని ఆయన సమాధానం ఇచ్చారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన మాట వాస్తవమేనని ఖమ్మం సొసైటీ స్థలాల పంపిణీకి సంబంధించి త్వరలో మంత్రుల దృష్టికి, పిసిసి అధ్యక్షుని దృష్టికి తీసుకుపోతామన్నారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి డిసిసి అధ్యక్షునిగా కృషి చేయడంతో పాటు ఇండ్ల స్థలాల సాధనకు జర్నలిస్టులతో కలిసి పనిచేస్తానన్నారు. మీట్ ద ప్రెస్కు ముందు నూతి సత్యనారాయణ గౌడ్ను టియుడబ్ల్యూజె (ఐజెయు) ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంక అధ్యక్షులు కనకం సైదులు, ఐజెయు నాయకులు వనం వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి శ్రీనివాస్, మోహినుద్దీన్, సీ పాల్గొన్నారు.

## జోగిపేటలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శుక్రవారం సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక శ్రీ వేణు గోపాల స్వామి ఆలయం వద్ద జరిగిన జన్మాష్టమి వేడుకలో పాల్గొన్న శ్రీ వేణు గోపాల స్వామి ఆలయంలో ఉదయం నుంచే భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డి.బి.నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, బిర్ల శంకర్ పి.పాండరి, శ్రీకాంత్, పి.లక్ష్మణ్ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు రాధ కృష్ణుల వేశాదారణలో అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం గోపాల బాలలతో ధార్మిక సమితి అధ్వర్యంలో ఉట్టి కొట్టుడు కార్యక్రమం నిర్వహించారు.

## బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలగించడం తీవ్రంగా ఖండిస్తున్నాం

### బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04:**



బీసీ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ను ఆమె కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలకు బాధ్యురాలిని చేస్తూ, మంత్రి పదవి నుంచి తొలగించడాన్ని బీసీ సమాజ్ తీవ్రంగా ఖండిస్తోందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఒక బీసీ మహిళా మంత్రిని మంత్రి పదవి నుంచి తొలగించే విషయంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరును బీసీ సమాజ్ ప్రశ్నిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ఒక విధానం, రెడ్డి సామాజిక వర్గానికి మరో విధానం కొనసాగుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బహిరంగంగా పార్టీని విమర్శించిన సందర్భాలు అనేకం ఉన్నప్పటికీ వారిపై ఇదే తరహాలో కఠిన చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని బహిరంగంగా విమర్శించిన అనేక సందర్భాలు ఉన్నప్పటికీ, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకుల విషయంలో ఒక విధంగా, బీసీ నాయకుల విషయంలో మరో విధంగా వ్యవహరించడం ఏమిటన్నారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్ల రాజ్యం నడుస్తుందని, బీసీలను రాజకీయంగా అణగదొక్కేందుకు కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. బీసీలకు రాజకీయంగా ఎదిగే అవకాశం వచ్చిన ప్రతిసారీ వారిని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ ధోరణిని బీసీ సమాజ్ ఎంతమాత్రం సహించబోదని స్పష్టం చేశారు. బీసీలను ఓట్ల కోసం ఉపయోగించుకుని, అధికారం విషయంలో మాత్రం అణగదొక్కే రాజకీయాలను కాంగ్రెస్ పార్టీ విడనాడాలని, బీసీలపై వివక్షకు స్వస్తి పలకాలని, అన్ని సామాజిక వర్గాలకు సమాన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ రాజకీయ నిర్ణయాన్నైనా బీసీ సమాజ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, బీసీలకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షులు వైద్య భాస్కర్, బొలిశెట్టి లక్ష్మణ్, జిల్లా నాయకులు బియ్యాల సత్తయ్య, జక్కం రవీందర్, పట్టణ నాయకులు వెన్నంపల్లి మురళి, గుండ్ల లక్ష్మణ్, ఎండి షఫీ, కొడుకా మోహన్, పల్లపు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## రఘునాథపాలెం మండల సమగ్ర అభివృద్ధికి, రైతు సంక్షేమానికి అన్ని చర్యలు...

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
### ఎల్నినో దృష్ట్యా రైతులు తక్కువ కాలపరిమితి పంటలు సాగు చేయాలి
### పామాయిల్ సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు
### పోడు భూముల సమస్యలు పరిష్కరిస్తాం
### పుతానితండా లో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**



రఘునాథపాలెం మండల ప్రజల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వంఅన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం పుతానితాండ గ్రామంలో పుతానితాండ జెడ్ పీ రోడ్డు నుండి రేపల్లెవాడ తాండ వరకు రూ. 330.92 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్నినో దృష్ట్యా తీవ్ర వాతావరణ పరిస్థితులు, వర్షాభావం, అల్ప వర్షపాతం వుందని, రైతులు సాంప్రదాయ పంటల కంటే తక్కువ కాలపరిమితి కలిగిన పంటలు సాగుచేయాలన్నారు. ఆయిల్ పామ్, మిర్చి, కూరగాయల సాగు తో లాభాలొస్తాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ఎకరాకు రూ. 50,000 వరకు ప్రోత్సాహకం, అంతరపంటగా కూరగాయలు వేస్తే అదనంగా రూ. 2,000తో పాటు ఉచితంగా డ్రిప్ పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా 40 ఏళ్ల వరకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని మంత్రి వివరించారు.మంచుకొండ ద్వారా నీటి విడుదల కు చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. బొగ్గువాగు ప్రాజెక్టు ద్వారా దాదాపు రూ . 100 కోట్ల వ్యయంతో పైప్లైన్ల ద్వారా చెరువులను నింపే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు అన్నారు. చెరువులు నిండటం వల్ల భూగర్భ జలాలు పెరిగి, రైతుల బోర్లకు నిరంతర నీటి సరఫరా అందుతుందని మంత్రి తెలిపారు.పోడు భూములకు పట్టాలు పొందిన రైతులకు బోర్లు, విద్యుత్ కనెక్షన్లు, సోలార్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ నెల 10 న సమస్య ఉన్నవారు దరఖాస్తు చేయాలన్నారు.మండలంలోని పొలాల దారులు, గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ. 100 కోట్ల ప్రతిపాదనల్లో భాగంగా రూ. 75 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే దాదాపు 200 రోడ్లకు టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. నూతనంగా ఏర్పాటైన రఘునాథపాలెం మండలానికి తహశీల్దార్ కార్యాలయం, ఇతర మండల స్థాయి కార్యాలయాలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి అన్నారు. గిరిజన విద్యార్థుల కోసం ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్' పాఠశాలను త్వరలోనే ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు జరుగుతున్నాయని, ఇందులో ఇంగ్లీష్ మీడియం లో బోధన ఉంటుందని అన్నారు. స్వామినారాయణ స్కూళ్లలో స్థానిక పేద పిల్లలకు 10% ఉచిత సీట్లు లభించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పిల్లలను మంచిగా చదివించాలని, చదువుతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.నిరుపేదలు, గుడిసెలలో నివసించే వారిని గుర్తించి వారికి ప్రాధాన్యత క్రమంలో 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఇతర సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవానికి అందేలా సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతోందని, మంత్రుల చొరవతో పెద్ద ఎత్తున నిధులు మంజూరవుతూ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తవుతున్నాయని తెలిపారు. ఇతర జిల్లాల్లో పనిచేసిన అనుభవంతో పోలిస్తే, ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులు అత్యంత వేగంగా, పారదర్శకంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాకు భారీగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు.ఆర్వోఎఫ్ఆర్ పట్టా కలిగిన భూమి యజమానులకు బోర్ వెల్ తవ్వుకోవడానికి అనుమతులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా బోర్ వెల్ పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న రోజే పరిశీలించి, అనుమతులు ఇచ్చేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10 న మండల కార్యాలయంలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేసినట్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.




## వెయ్యి రోజులు గడిచినా హామీల అమలు ఏది?

### 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్.. మేడ్చల్లో వంటావార్పు

మేడ్చల్, సెప్టెంబర్ 4 (అక్షరకలం) అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నికల హామీలను నెరవేరుస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి



వెయ్యి రోజులు పూర్తయినా హామీల అమలును పూర్తిస్థాయిలో చేపట్టలేదని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 297, 298 డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు మేడ్చల్ ఎన్హెచ్--44 జాతీయ రహదారి పక్కన బీఆర్ఎస్ శ్రేణులు వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. ఆకిటి నవీన్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి చామకూర మహేందర్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ హామీల అమలుపై ప్రశ్నలు సంధించారు. ఈ సందర్భంగా చామకూర మహేందర్రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. పెన్షన్ పెంపు, విద్యార్థులకు స్కూటీలు, పూర్తిస్థాయి రైతు రుణమాఫీ, రైతు బీమా, పెళ్లికి తులం బంగారం వంటి హామీల పరిస్థితి ఏమిటో ముఖ్యమంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకిటి నవీన్రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. పట్టణాలు, పల్లెల్లో సామాన్యులు సాగు చేసుకుంటున్న భూములను జీవో నంబర్ 22--ఏ జాబితాలో చేర్చడం ద్వారా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం ముప్పుతిప్పలు పెడుతోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. భూముల విషయంలో ప్రజల్లో నెలకొన్న ఆందోళనలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరుగుతోందని, రేవంత్రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, నడికొప్పు నాగరాజు,మల్లేష్, శైలేందర్, మోహన్ రెడ్డి, సద్ది సుశాంత్ రెడ్డి, మల్లికార్జున స్వామి, ప్రవీణ్ రెడ్డి, సంజీవరావు, బాబు యాదవ్,మండల రవి,తుడుం గణేష్, బాబు యాదవ్, చంద్రశేఖర్రెడ్డి, శంభు ప్రభాకర్, కోళ్ల వెంకటేష్, శశికుమార్, దప్పు కృష్ణ, కటకం లక్ష్మణ్, బాలు యాదవ్,మహిళ నాయకురాలు, చెరువుకొమ్ము పద్మ, లావణ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## పాడి ఆవుపై చిరుతల దాడి.. మృతి

### రెడ్డిపల్లి గ్రామంలో భయాందోళన.. వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్



గండీడ్, సెప్టెంబరు 4 (అక్షర కలం): మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో చిరుతపులుల సంచారం కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన రైతు బోడి రామయ్యకు చెందిన పాడి ఆవుపై గురువారం అర్ధరాత్రి చిరుతపులులు దాడి చేసి చంపినట్లు రైతు తెలిపారు. రామయ్య తన పాడి ఆవును పశువుల పాకలో కట్టివేసి ఉంచగా.. రాత్రి సమయంలో చిరుతలు పాకలోకి చొరబడి ఆవుపై దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం గమనించగా ఆవు మృతి చెంది ఉండటంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. పాడి ఆవుపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబానికి ఈ ఘటన ఆర్థికంగా కూడా నష్టం కలిగించింది. ఇప్పటికే గ్రామ పరిసర ప్రాంతాల్లో చిరుతపులులు సంచరిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో రెడ్డిపల్లి గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. పశువులను బయట కట్టివేయడానికి కూడా రైతులు భయపడుతున్నారు. అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి చిరుతల సంచారాన్ని గుర్తించేందుకు చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట నిఘా ఏర్పాటు చేసి గ్రామస్థులకు రక్షణ కల్పించాలని రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు. పశువులపై వరుస దాడులు జరగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజా వీరుడు పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠకు శ్రీకారం



గండీడ్.: ప్రజా వీరుడు, రాబిన్హుడ్గా పేరుగాంచిన శ్రీ పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠాపనకు మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో శ్రీకారం చుట్టారు. విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా శుక్రవారం పిల్లర్ పూజా కార్యక్రమాన్ని గ్రామస్థులు, కుల పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గొల్ల సత్యమ్మ సాయిలు, ఉప సర్పంచ్ ఎం. పారిజాత శ్రీనివాస్ రెడ్డితో పాటు గ్రామ పెద్దల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో అన్ని వర్గాలకు చెందిన కుల పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి పలువురు కుల పెద్దలు రెడ్డిపల్లికి తరలివచ్చి పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠాపనకు తమ వంతు సహాయ సహకారాలు అందించారు. ప్రజా వీరుడు పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠాపనను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి సహకరిస్తున్న అన్ని కులాల పెద్దలకు ముదిరాజ్ కులస్తుల తరఫున నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యత, అన్ని వర్గాల సహకారంతో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ఓటర్ల తొలగింపు.. ‘ఇసి’కే తలవంపు

**దేశంలో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా పునః పరిశీలన (సర్) కార్యక్రమం, భారత గణతంత్రం ఏర్పడిన తరువాత ఎదురైన పెద్ద సవాలు. ఎందుకంటే ఓటర్ల జాబితాలనుంచి భారీ సంఖ్యలో పేర్లు తొలగిపోతున్నాయి. అంతేకాకుండా, ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ నిర్లక్షంగా, బాధ్యతారహితంగా నిర్వహిస్తోందన్న తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఏవో కొన్ని అనుమానాలతో, సరైన ఆధారాలు లేని సాకులతో ప్రజలను ఓటు హక్కుకు దూరం చేయడం, రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యానికి పునాదులైన మూల సూత్రాలనే దెబ్బతీస్తోంది. ఇంకా దారుణమైన విషయం ఏమిటంటే, తమ ప్రజాస్వామ్య హక్కును తిరిగి పొందడానికి నిరుపేద, నిస్సహాయ ఓటర్లు అంతులేని న్యాయ ప్రక్రియల్లో చిక్కుకుపోతుండగా, ఎన్నికల కమిషన్ మాత్రం దీనిని తన గొప్ప విజయంగా ప్రపంచవ్యాప్తంగా ప్రచారం సాగించడం గమనార్హం. ఎన్నికల కమిషన్ ఓటర్లను ఎన్నుకునే పరిస్థితి ఏర్పడింది.**

న్యాయ వ్యవస్థ కూడా దీనికి ఇష్టాపూర్వకంగా సహకరించే పాత్రను పోషిస్తున్నట్టు రూఢి అవుతోంది. ఇక ప్రభుత్వం ఈ పరిస్థితిని చూసి ఎంతో సంతోషంగా ఉన్నట్టు కనిపిస్తోంది. 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ మూడో దశలో సుమారు 36కోట్ల మంది పేర్లతో ఉన్న ఓటర్ల జాబితానుంచి 6కోట్ల మంది పేర్లు తొలగించబడినట్టు అంచనా. ఈ ప్రక్రియలో దేశరాజధాని ఢిల్లీలో ప్రతి ముగ్గురు ఓటర్లలో ఒకరిని ఓటు వేయడానికి అనర్హులుగా ప్రకటించారు. ఓటర్ల జాబితా సవరణలో ఓటరు ఆ ప్రాంతంలో నిజంగా నివసిస్తున్నారా లేదా, ఒకే వ్యక్తి పేరు ఎక్కువ చోట్ల ఉందా? తదితర అంశాలను పరిశీలిస్తారు. చిరునామా మారిన వారు, లేదా ఆ ప్రాంతంలో నివసించని వారి వివరాలను సరిచేస్తారు. అవసరమైన పత్రాలు, ధ్రువీకరణ అందించని, లేదా అర్హతను నిరూపించలేని వారి పేర్లు తొలగించవచ్చు. ఈ నేపథ్యంలో 6కోట్ల పేర్లు తొలగించబడ్డాయంటే ఆ ఆరు కోట్ల మంది ఓటు హక్కును శాశ్వతంగా కోల్పోయారని అర్థం కాదు. కొందరి పేర్లు తప్పుగా తొలగించి ఉండవచ్చు. కొందరు వేరే ప్రాంతానికి మారి ఉండవచ్చు. మరికొందరు కావలసిన ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోయి ఉండవచ్చు. మరిన్ని కనుగొనండి స్థానిక వార్తలు రాశీఝ్రశ్రీ చీవషం అంతర్జాతీయ వార్తలు ూశ్రీంశీ =ఘుఽ – నిర్లక్ష్యమే వరద ప్రళయాలకు సాక్ష్యం తుది ఓటర్ల జాబితా, అభ్యంతరాలు, అప్పీళ్ల ప్రక్రియ తర్వాత సంఖ్య మారవచ్చు. మహారాష్ట్రలో 2కోట్లకు పైగా ఓటర్ల పేర్లను జాబితాలనుంచి తొలగించారు. కర్ణాటకలో 1.07కోట్లు, తెలంగాణలో 73లక్షలు, ఆంధ్రప్రదేశ్‌లో 44లక్షలు, జార్ఖండ్‌లో 43లక్షల పేర్లు మహారాష్ట్రలో 2కోట్లకు పైగా, ఓటర్లను తొలగించారు. కొన్ని నెలల క్రితం పశ్చిమబెంగాల్ శాసనసభ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా నుంచి దాదాపు 90 లక్షల మంది పేర్లు తొలగించారు. ఈ విధంగా ఓటు హక్కును కోల్పోయిన వారందరికీ ఎన్నికలు జరగక ముందే ట్రైబ్యునళ్ల ముందు తమ వాదనను వినిపించే అవకాశం ఎన్నికల సంఘం కల్పించకపోవడం విడ్డూరం. ఎన్నికలు జరిగే సమయానికి కేవలం కొన్ని వేల అప్పీళ్లను మాత్రమే విచారించారు. వెలుగులోకి వచ్చిన విషయం ఏమిటంటే పశ్చిమ బెంగాల్ లోని ‘సర్’ అప్పీలు ట్రైబ్యునళ్లకు ఓటు హక్కును పునరుద్ధరించాలని అప్పీలు చేసిన 82,782 మందిలో 75,443 మందికి తిరిగి ఓటు హక్కును కల్పించడం విశేషం. అంటే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకు అనర్హులుగా ప్రకటించిన వారిలో 91శాతం మంది విషయంలో అన్యాయం జరిగినట్టే కదా! వీరి పేర్లను ఓటర్ల జాబితానుంచి అన్యాయంగా, అప్రజాస్వామికంగా, చట్ట విరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఎన్నికల సంఘం తొలగించిందని బయటపడింది. కానీ వీరికి న్యాయమైన విచారణకు సుప్రీం కోర్టు అవకాశం కల్పించలేదు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించే చట్టబద్ధమైన అధికారం తనకు ఉందని ఎన్నికల సంఘం చెబుతోంది. ఆ అధికారంపై ఎవరూ అభ్యంతరం




చెప్పడంలేదు. అయితే ఓటర్ల జాబితాను సవరించడం అంటే ప్రజల ఓటు హక్కును తొలగించడం కాదు. ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలు అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రజలకు ఉన్న ఇతర హక్కులు, ప్రభుత్వ సేవలను నిరాకరించే అవకాశం కల్పించాయి. ఉదాహరణకు పాస్‌పోర్ట్ పునరుద్ధరణ, రేషన్ కార్డు పొందడం, ప్రభుత్వ పథకాల కింద బియ్యం పొందడం వంటి వాటిని కూడా నిరాకరించే పరిస్థితి ఏర్పడింది.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన నాయకులు

### కుమ్మరి లక్ష్మమ్మ అంత్యక్రియలకు రూ.8 వేల ఆర్థిక సాయం

**గండీడ్, సెప్టెంబర్ 4.:**

మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం పగిడ్యాల్ గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మమ్మ మృతిచెందడంతో ఆమె కుటుంబానికి



గ్రామ నాయకులు, సామాజిక కార్యకర్తలు అండగా నిలిచారు. అంత్యక్రియల ఖర్చుల కోసం తమకు తోచినంతగా విరాళాలు అందించి మొత్తం రూ.8,000 సేకరించారు. సేకరించిన నగదును శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో మానవతా దృక్పథంతో స్పందించి పేద కుటుంబానికి అండగా నిలిచిన నాయకులను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నీరటి శివయ్య, వార్డు సభ్యుడు చెంచు అంజిలయ్య, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య (టీచర్), కుమ్మరి కృష్ణయ్య (గోవిందు), కుమ్మరి కాశిమప్ప, కుమ్మరి రంగన్న, కుమ్మరి నారాయణ, కుమ్మరి కృష్ణయ్య (ఎల్లయ్య), కుమ్మరి హనుమయ్య, కుమ్మరి శ్రీనివాస్ (డ్రైవర్), కుమ్మరి నాగేష్, కుమ్మరి నవీన్, కుమ్మరి నరేష్, కుమ్మరి రమేష్ పాల్గొన్నారు.

# మద్దూరులో అభివృద్ధి పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి

**నారాయణపేట, సెప్టెంబర్, 04 (అక్షర కలం)**

నారాయణపేట జిల్లా/కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. మద్దూరుకు చేరుకున్న ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ ప్రియాంక హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల భవన నిర్మాణ నమూనా చిత్రపటాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి, భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం, నిర్మాణ విస్తీర్ణం, తరగతి గదులు, ప్రయోగశాలలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 4 ఎకరాల స్థలంలోని 13,670 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఈడబ్ల్యూఐడీసీ ఎం.డీ. గణపతిరెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం భవనం లోపల జరుగుతున్న నిర్మాణ పనులను ముఖ్యమంత్రి పరిశీలించారు. కళాశాల భవనం పక్కన ప్రధాన రహదారి వైపు ఉన్న అదనపు భూమిని సర్వే చేయించాలని, అది పట్టా భూమి అయితే కొనుగోలు చేసి కళాశాలకు విశాలమైన ప్రాంగణం, ప్రహరీ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకకు ముఖ్యమంత్రి సూచించారు. వచ్చే మార్చి నెలలోపు కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మద్దూరు ప్రాంతంలో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.



గురుకుల బాలికల పాఠశాల నిర్మాణ పనుల పరిశీలన

ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనుల పరిశీలన

అనంతరం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రోడ్డు మార్గంలో చింతల్ దిన్నే వైపు కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో రాజీ ప్రతి పడవద్దని సూచించారు. పనులు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే బాధ్యులపై చర్యలు తప్పవని ముఖ్యమంత్రి హెచ్చరించారు. అయితే గురుకుల పాఠశాల నిర్మాణానికి స్థలం ఇచ్చిన దాతలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి మద్దూరుకు చేరుకున్న సందర్భంగా పట్టణంలో అభిమానులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీధర్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, మద్దూరు మున్సిపల్ చైర్ పర్సన్ సరస్వతీ, మద్దూరు మాజీ జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నర్సిములు, వీరేశ్ గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ రూపంలో ముంచుకొచ్చిన మృత్యువు

### తృటిలో ప్రాణాలతో బయటపడిన మెడికల్ విద్యార్థిని

**అక్షర కలం సిద్ధిపేట సెప్టెంబర్ 4:**

సిద్దిపేట పట్టణ శివారులోని రంగధాంపల్లి చౌరస్తా వద్ద శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ రూపంలో



కబళించబోయిన మృత్యువు నుంచి ఆ యువతి తృటిలో ప్రాణాలతో బయటపడింది. అయితే ఈ ఘటనలో ఆమె కాలుపై నుంచి లారీ చక్రాలు వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట రూరల్ మండలం మిట్టపల్లిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఓ విద్యార్థిని చదువుకుంటోంది. ఈ క్రమంలో మెడికల్ కాలేజీ వెళుతుండగా నిమిత్తం రంగధాంపల్లి చౌరస్తా వద్దకు రాగా, అదే సమయంలో వేగంగా వచ్చిన ఒక లారీ ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె కాలు తీవ్రంగా నలిగిపోయి దారుణమైన గాయాలయ్యాయి. ప్రమాతాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి అప్రమత్తమయ్యారు. క్షతగాత్రురాలైన విద్యార్థినిని చికిత్స నిమిత్తం వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సబ్బండ వర్గాల నాయకుడు కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ ..నీలం మధు ముదిరాజ్

**అక్షర కలం, అందోలు:**

స్వాతంత్ర్య సమరయోధుడు, పాత్రికేయుడు, రచయిత,



విద్యావేత్త బహుముఖ ప్రజ్ఞాశీలి కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ గొప్ప మహనీయులని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. కృష్ణస్వామి జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సంగారెడ్డి జిల్లా చిట్కుల్ లో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ హైదరాబాద్ నగర మేయర్ గా పని చేసి నాడు ఆయన ముందుచూపుతో చేసిన నగర మాస్టర్ ప్లాన్ నేడు చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. బడుగుల ముద్దుబిడ్డగా ఆ మహానేత కొర్వి కృష్ణస్వామి బహుజనుల పక్షాన ఉండి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని గుర్తు చేశారు. ఆ మహానేత ఆశయాలను స్ఫూర్తితో మనమంతా కలిసి ముందుకు తీసుకెళ్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ప్రారంభించిన సర్పంచ్‌లు జైపాల్ నాయక్, కవిత-సేనాపతి

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**

మారుమూల గిరిజన తండాలకు ఆర్టీసీ బస్సుల సౌకర్యం లేకపోవడంతో ఆయా తాండాలకు ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వివిధ పనులు, చదువుల నిమిత్తం పాఠశాల, కళాశాలలకు, ఉద్యోగరీత్యా ఇతర గ్రామాలకు వెళ్లాలంటే గిరిజన వాసులకు కష్టాలు తప్పలేదు. ఈ విషయాన్ని ఆయా తాండాల గ్రామపంచాయతీ సర్పంచుల, పాలలకవర్గం తరఫున ఆర్టీసీ డీఎం దృష్టికి తీసుకెళ్లి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. వినతిపై స్పందించిన



ఆర్టీసీ ఆర్ఎం, డీఎంలు బొమ్మరెడ్డిగూడెం, ఇతర తండాల ప్రజల అవసరాల నిమిత్తం బస్సు సౌకర్యాన్ని కల్పించేందుకు రూట్ మ్యాప్ ను ఈ విధంగా చౌటకూర్ మండలం బొమ్మరెడ్డిగూడెం గ్రామానికి, పుల్కల్ మండలంలోని హన్మ్య నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని సంగ్య నాయక్ తండా, తావుర్య తండా, విట్టల్ నాయక్ తండా, లాల్ సింగ్ నాయక్ తండా, లక్ష్మీసాగర్, ఉమ్లా తండా, కొండారెడ్డిపల్లి గ్రామం, తండా, పోతిరెడ్డిపల్లి గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం జోగిపేట నుంచి వయా లక్ష్మీసాగర్, బొమ్మరెడ్డిగూడెం మీదుగా సంగారెడ్డికి, అలాగే సంగారెడ్డి నుంచి వయా చౌటకూర్, బొమ్మరెడ్డిగూడెం, లక్ష్మీసాగర్ మీదుగా జోగిపేటకు ఉదయం, సాయంత్రం వేళల్లో వెళ్లే ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. తయారుచేసి ఆయా తాండాలకు బస్సు వెళ్ళేలా చర్యలు తీసుకున్నారు. దీంతో గిరిజన వాసులతో పాటు ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారు. అలాగే బస్సు సౌకర్యాన్ని కల్పించినందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున ఆర్టీసీ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా బస్సుకు పూజలు నిర్వహించి, బస్సు ప్రారంభోత్సవాన్ని బొమ్మరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, హన్మ్య నాయక్ తండా సర్పంచ్ కవిత సేనాపతిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజనీ గోపాల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు, విశ్రాంత వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గోవిందరావు, ఎక్సైజ్ గోపాల్, మాజీ సర్పంచ్ మమతా రఘునాయక్, వార్డు సభ్యులు సుభాష్, నీలాబాయి, రాజు, గణపతి నాయక్, రవీందర్ నాయక్, శంకర్ నాయక్, హున్య నాయక్, మోతిలాల్, దశరథ్, మాజీ సర్పంచ్ శివరాం, రంగారావు, హరిసింగ్, జెల్‌సింగ్, నందులాల్, సర్వన్ నాయక్, కుమ్మరి రాజు, బొమ్మరాజు, శ్రీనివాస్, ప్రవీణ్, శివ, మేగవత్ రాములు, బైరు ప్రవీణ్, జీవవైవిధ్య కమిటీ సభ్యులు సంతోష్, శివ, బాలమణి, ఆనంద్, ప్రవీణ్, కిషన్, కిష్టయ్య, రాజు, అకేష్, విజయ్, ఆంజనేయులు, సతీష్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

## డీపీఓ పొంతన లేని మాటలు..

**పత్రికల్లో వస్తే స్పందించాలా? అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు**

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

ప్రజా సమస్యలపై పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు జిల్లా స్థాయి అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయాల్సి ఉండగా, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. “పేపర్లో వస్తే స్పందించాలా? రోజుకు వంద వార్తలు వస్తాయి.. అలాగైతే ఉద్యోగం చేయలేను” అంటూ డీపీఓ చేసిన వ్యాఖ్యలు ప్రజలను, మీడియాను అవమానించేలా ఉన్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొండాపూర్ మండలానికి సంబంధించి రెండు నెలలుగా మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) లేకపోవడం పంచాయతీ వ్యవస్థ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. మండల స్థాయిలో కీలకమైన అధికారి లేకపోవడంతో గ్రామపంచాయతీలకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులు, అభివృద్ధి పనులు, అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ ఎలా జరుగుతుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా, మల్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఒక ఇంటి నిర్మాణానికి సంబంధించి అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరిగిందన్న ఆరోపణలపై ఇటీవల పలు వార్తా కథనాలు వెలువడ్డాయి. ఈ వ్యవహారంపై జిల్లా పంచాయతీ అధికారిని వివరణ కోరగా, “ఇవన్నీ నాకు సంబంధం లేని విషయాలు.. కింది స్థాయి అధికారులు చూసుకోవాలి” అన్నట్టుగా సమాధానం ఇవ్వడం విమర్శలకు దారితీసింది. ప్రజా సమస్యలపై జిల్లా స్థాయి అధికారి కనీసం వివరాలు తెలుసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిన బాధ్యత ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఒక సమస్యపై స్పష్టత కోరినప్పుడు బాధ్యతను కింది స్థాయి అధికారులపైకి నెట్టడం సరైన విధానం కాదని అంటున్నారు. అధికారుల పరిధిలో ఉన్న అంశాలపై బాధ్యత ఎవరిది? అనే ప్రశ్న ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మల్కాపూర్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిర్మాణంపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. జిల్లా స్థాయి అధికారి ప్రజల సమస్యలను చిన్నచూపు చూడకుండా, మీడియా ద్వారా వెలుగులోకి వచ్చే అంశాలను కూడా పరిశీలించి సంబంధిత అధికారులతో నివేదికలు తెప్పించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. “రోజుకు వంద వార్తలు వస్తాయి” అనే ధోరణి కాకుండా.. ఒక్కో వార్త వెనుక ఉన్న ప్రజా సమస్యను గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

ఆట



# పాక్ క్రికెట్‌ను కుదిపేస్తున్న వివాదాలు

ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న పాకిస్థాన్ క్రికెట్ జట్టులో చోటుచేసుకున్న ఊహించని మార్పుల సంచలనం చల్లారకముందే పీసీబీకి మరో పెద్ద షాక్ తగిలింది. పాకిస్థాన్ క్రికెట్ సెలక్షన్ కమిటీలో సభ్యుడిగా ఉన్న ఆ జట్టు మాజీ కెప్టెన్ మిస్బా ఉల్ హక్ .. తన పదవికి రాజీనామా చేశాడు. లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ చేతిలో 194 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలైన తర్వాత పీసీబీ తీసుకున్న నిర్ణయాలు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ క్రమంలోనే మిస్బా బోర్డుకు తన నిర్ణయాన్ని వెల్లడించాడు. మూడో టెస్టుకు ముందు మహమ్మద్ రిజ్వాన్, ఇమామ్ ఉల్ హక్, సల్మాన్ అఘా వంటి ఏడుగురు ప్రధాన ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించడం, అలాగే ప్రధాన కోచ్ సర్ఫరాజ్ అహ్మద్‌ను తొలగించడం వంటి నిర్ణయాల్లో మిస్బాను బోర్డు సంప్రదించలేదని తెలుస్తోంది. జాతీయ ఎంపిక కమిటీలో కీలక సభ్యుడిగా ఉన్నప్పటికీ, తన అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంపై అతడు తీవ్ర అసంతృప్తి చెందాడు. ఈ క్రమంలోనే సెలెక్టర్ పదవితో పాటు లాహోర్‌లోని నేషనల్ క్రికెట్ అకాడమీ బ్యాటింగ్ కన్సల్టెంట్ బాధ్యతల నుంచి కూడా తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఇంగ్లాండ్‌తో సిరీస్ 0–2తో చేజారడం, మూడో టెస్టులో ఘోర పరాభవం నుంచి తప్పించుకునేందుకు పీసీబీ ఏకంగా ఐదుగురు సరికొత్త అన్ క్యాప్డ్ ఆటగాళ్లను జట్టులోకి తీసుకుంది. అరాఫత్ మిన్హాస్, మహమ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బైగ్, మహమ్మద్ ఇమ్రాన్ రంధావా, రాజావుల్లా వంటి యువ ఆటగాళ్లను జట్టులో చేర్చింది. పరిమిత ఓవర్ల జట్టు కోచ్‌గా ఉన్న మైక్ హెస్సన్‌ను టెస్ట్ జట్టుకు కూడా హెడ్ కోచ్‌గా నియమించింది. అయితే గత 20 టెస్టుల్లో 15 ఓటములతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న పాకిస్థాన్ జట్టులో ఈ మార్పులు ఎలాంటి ఫలితాన్ని ఇస్తాయో వేచి చూడాలి. పాకిస్థాన్ క్రికెట్ బోర్డులో మిస్బా ఉల్ హక్ చాలా ఏళ్లుగా భాగంగా ఉన్నాడు. 2019లో అతడు ఒకే సమయంలో హెడ్ కోచ్, చీఫ్ సెలెక్టర్‌గా వ్యవహరించాడు. ఆ తర్వాత 2020లో చీఫ్ సెలెక్టర్ పదవికి, 2021లో హెడ్ కోచ్ బాధ్యతలకు స్వస్తి చెప్పాడు. తిరిగి 2023లో సలహాదారుగా, 2024 మార్చిలో నాలుగో సభ్యుడిగా సెలక్షన్ కమిటీలో చేరాడు. ఇటీవల ముల్తాన్‌లో జరిగిన జాతీయ ఛాంపియన్స్ కప్‌లో పాకిస్థాన్ గోల్డ్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించి విజేతగా నిలిపారు. కానీ ప్రస్తుత సంక్షోభ పరిణామాల నేపథ్యంలో మిస్బా.. పీసీబీకి పూర్తిగా దూరమయ్యాడు.

# టాస్ వేయడానికే రోజంతా పడుతుంది

## పాక్‌ను ట్రోల్ చేసిన పీటర్సన్!

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో వరుసగా 2 మ్యాచ్‌లు ఓడిపోయిన పాకిస్థాన్ జట్టు తీవ్ర ఒత్తిడిలో కూరుకుపోయింది. మూడో టెస్టుకు ముందే మహమ్మద్ రిజ్వాన్, ఇమామ్ ఉల్ హక్, సల్మాన్ అఘాలతో సహా ఏడుగురు ఆటగాళ్లను స్వదేశానికి పంపివేస్తూ పీసీబీ తీసుకున్న నిర్ణయం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సీనియర్లను ఇంటికి పంపి వారి స్థానంలో ఐదుగురు అరంగేట్రం చేయని కొత్త ఆటగాళ్లను ఎంపిక చేయడంపై సోషల్ మీడియాలో నెటిజన్లు, మాజీ క్రికెటర్లు పెద్ద ఎత్తున వ్యంగ్యాస్త్రాలు విసురుతున్నారు. ఈ పరిణామాలపై ఇంగ్లాండ్ మాజీ సారథి కెవిన్ పీటర్సన్ తనదైన శైలిలో స్పందించాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్‌పై హాస్యభరితమైన కామెంట్లు చేశారు. "ప్రతి మ్యాచ్‌కి ముందు జరిగే విలేకరుల సమావేశంలో జట్లలో జరిగిన మార్పుల గురించి వ్యాఖ్యాతలు కెప్టెన్లను అడుగుతారు. ఇప్పుడు నా ఫ్రెండ్ బాబర్‌కు అది చాలా సుదీర్ఘమైన సమావేశం కానుంది. ఈ లెక్కన టాస్ వేసే ఘట్టం మ్యాచ్‌కి ఒక రోజు ముందే ప్రారంభించాలేమో" అంటూ సామాజిక మాధ్యమాల వేదికగా ఎద్దేవా చేశారు. మరోవైపు పాకిస్థాన్ మాజీ కెప్టెన్, వ్యాఖ్యాత రమీజ్ రాజా కూడా తన సొంత క్రికెట్ బోర్డుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాడు. "క్రికెట్ చరిత్రలో సిరీస్ మధ్యలో ఒక జట్టు ఇలా ఏడుగురు ఆటగాళ్లను, కోచ్‌లను మార్చడం నేను ఎప్పుడూ చూడలేదు. పాకిస్థాన్ నిజంగా ఒక కొత్త ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇది ఫుట్‌బాల్ మ్యాచ్‌లా ఉంది.. సీజన్ మధ్యలోనే మేనేజర్‌ను తీసేసినట్లు చేస్తున్నారు. మరో పది రోజులు ఆగి సిరీస్ ముగిసాక ఈ నిర్ణయం తీసుకుంటే బాగుండేది" అని రమీజ్ రజా పేర్కొన్నాడు. ఇంగ్లాండ్‌తో మూడో టెస్టుకు ముందు పాక్ జట్టులో మహమ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బైగ్, రాజావుల్లా, అరాఫత్ మిన్హాస్, ఇమ్రాన్ రంధావా వంటి ఐదుగురు అన్ క్యాప్డ్ ఆటగాళ్లను ఎంపిక చేశారు. వీరికి తోడు హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌లను తొలగించి వారి స్థానంలో మైక్ హెస్సన్, యాష్లే నాఫ్కేలను నియమించారు. ఎన్నో వివాదాలు, ట్రోల్స్ మధ్య సెప్టెంబర్ 9న బర్మింగ్‌హామ్ వేదికగా జరగనున్న ఆఖరి టెస్టులో బాబర్ సేన ఎలాంటి ప్రదర్శన చేస్తుందో చూడాలి.

# ప్రపంచకప్ కోసం రోహిత్ అనుభవం జట్టుకు ఎంతో అవసరం

భారత క్రికెట్ జట్టులో సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ప్రాముఖ్యతను దక్షిణాఫ్రికా మాజీ క్రికెట్ దిగ్గజం జాంటీ రోడ్స్ నొక్కిచెప్పాడు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేస్తున్న తరుణంలో రోహిత్ శర్మ అపారమైన అనుభవం టీమిండియాకు ఒక భారీ ఆస్తి అని అభిప్రాయపడ్డాడు. అదే సమయంలో విరాట్ కోహ్లీలోని గెలుపు తపన, దూకుడును ఒకప్పటి ఆస్ట్రేలియా జట్టుతో పోల్చి ప్రశంసలు కురిపించాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ జాంటీ రోడ్స్ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. "2027 ప్రపంచకప్ కోసం భారత జట్టు ప్రణాళికలు రచిస్తున్నప్పుడు, రోహిత్ శర్మ లాంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు జట్టులో ఉండటం అమూల్యమైనది. మనం తరచుగా ఆటగాళ్ల ప్రతిభ, వారి ప్రదర్శనల గురించే చర్చిస్తాం. కానీ, ప్రపంచకప్ లాంటి అత్యంత ఒత్తిడితో కూడిన టోర్నీల్లో మానసిక బలం అనేది చాలా కీలకం. ఈ విషయాన్ని సెలక్షన్‌లో అంతగా పట్టించుకోం" అని రోడ్స్ పేర్కొన్నాడు. తాను నాలుగు ప్రపంచకప్‌లు ఆడినా రెండు సెమీఫైనల్స్ దాటలేకపోయానని, ఆ టోర్నీల్లో ఒత్తిడి ఏ స్థాయిలో ఉంటుందో తనకు బాగా తెలుసని గుర్తుచేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్ లాంటి ఆటగాడి అనుభవం జట్టుకు ఎంతో మేలు చేస్తుందని వివరించాడు. ఇప్పటివరకు 288 వన్డేల్లో 34 సెంచరీలు, 62 అర్ధ సెంచరీలతో దాదాపు 12 వేల పరుగులు చేసిన రోహిత్, 2019 ప్రపంచకప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రోహిత్ గురించి మాట్లాడుతూనే, జాంటీ రోడ్స్ విరాట్ కోహ్లీపై కూడా ప్రశంసల వర్షం కురిపించాడు. కోహ్లీలోని గెలుపు కసిని, దూకుడును ఒకప్పటి ఆస్ట్రేలియా జట్టుతో పోల్చాడు. "ఒకప్పుడు ప్రపంచకప్‌లను ఆస్ట్రేలియా ఎలా శాసించిందో మనం చూశాం. గెలవాలనే వారి తపన, దూకుడు అమోఘం. సరిగ్గా అలాంటి గెలుపు ఆకలి విరాట్ కోహ్లీలో కనిపిస్తుంది. జట్టును గెలిపించాలనే సంకల్పం అతనిలో బలంగా ఉంటుంది" అని రోడ్స్ అన్నాడు. ప్రపంచంలోనే బెస్ట్ ఛేజర్‌గా, టీమిండియాకు అల్టిమేట్ ఫినిషర్‌గా కోహ్లీ నిలిచాడని కొనియాడాడు. "ఛేజింగ్‌లో కోహ్లీ స్థిరంగా రాణించడం, జట్టును విజయతీరాలకు చేర్చాలనే అతని పట్టుదలను తెలియజేస్తుంది. అతను పోటీని, పోరాటాన్ని ఇష్టపడతాడు. కెప్టెన్‌గా ఉన్నా లేకపోయినా, భారత్ గెలవాలనే అతని డ్రైవ్ మాత్రం మారదు" అని జాంటీ రోడ్స్ స్పష్టం చేశాడు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



# రజనీ అభిమానులకు పండగ

## అక్టోబర్ 15న జైలర్–2 విడుదల

సూర్ స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'జైలర్ 2'. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా 'జైలర్' సాధించిన ఘన విజయం తర్వాత సీక్వెల్‌పై అంచనాలు మరింత పెరిగాయి. అయితే గత కొద్ది రోజులుగా సినిమా విడుదలపై సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 'జైలర్ 2'కు సంబంధించి ఇటీవల చిత్రబృందం నుంచి పెద్దగా ప్రమోషనల్ అప్‌డేట్స్ రావడం లేదు. దీంతో సినిమా అనుకున్న తేదీకి విడుదల కాకపోవచ్చనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. రిలీజ్ డేట్ మారే అవకాశం ఉందంటూ అభిమానుల్లో కూడా కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చి ఈ ప్రచారానికి చెక్ పెట్టారు. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారమే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. 2026 అక్టోబర్ 15న 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని చిత్రబృందం మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో సినిమా వాయిదా పడుతుందనే వార్తలకు తెరపడినట్లైంది. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావడంతో రజినీకాంత్ అభిమానుల్లో సందడి మొదలైంది. దసరా సీజన్‌కు దగ్గరగా ఈ సినిమా థియేటర్లలోకి వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్‌పై ట్రేడ్ వర్గాల్లోనూ అంచనా మొదలైంది. ఇప్పటికే 'జైలర్ 2' నుంచి విడుదలైన 'అలా బొలేలో' పాటకు మంచి స్పందన వచ్చింది. రజినీకాంత్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా పాటను రూపొందించడంతో అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది. ఇక రిలీజ్ డేట్‌ను అధికారికంగా మరోసారి ప్రకటించిన నేపథ్యంలో ఇకపై ప్రమోషన్లను వేగవంతం చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మరిన్ని పాటలు, టీజర్, ట్రైలర్ వంటి అప్‌డేట్స్‌తో సినిమాపై హైప్‌ను మరింత పెంచే అవకాశం ఉంది. 'జైలర్ 2'లో రజినీకాంత్‌తో పాటు భారీ తారాగణం భాగమవుతోంది. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, విలక్షణ నటుడు ఎస్.జే. సూర్య, బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, సీనియర్ నటి రమ్యకృష్ణ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా ఇతర ఇండస్ట్రీలకు చెందిన ప్రముఖ స్టార్లు ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో 'జైలర్ 2'పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి మరింత పెరిగింది.

# కృష్ణదేవరాయలుగా కిచ్చా సుదీప్

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఆయన నటిస్తున్న తాజా చారిత్రాత్మక చిత్రం 'దేవరాయ'టైటిల్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో సుదీప్ ప్రసిద్ధ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాత్రలో కనిపించనున్నారు. 'కన్నడ రాజ్య రామ రమణ.. మూడు రాయరా గండ.. ఆంధ్ర భోజ.. శ్రీకృష్ణదేవరాయ' అనే పవర్‌ఫుల్ బిరుదులతో ఈ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో సుదీప్ కిచ్చా 'దేవరాయ'గా వెండితెరపై అలరించనున్నారు. ఈ పాన్–ఇండియా మూవీని అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తుండగా, సినిమాను 2027 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సుదీప్ పుట్టినరోజు కానుకగా విడుదలైన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పింఛన్ దరఖాస్తుదారులకు గుడ్‌న్యూస్

**-- గడువు పొడిగింపు, నిబంధనలు సడలింపు**

**--ఈనెల 15 వరకు ఆసరా, చేయూత దరఖాస్తుకు అవకాశం**

**-- లబ్ధిదారులు వినియోగించుకోవాలని డిఆర్డిఓ శేఖర్ రెడ్డి విజ్ఞప్తి**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

?తెలంగాణ ప్రభుత్వం పింఛను దరఖాస్తుదారులకు తీపి కబురు అందించింది. వివిధ రకాల ఆసరా, చేయూత పింఛన్ల మంజూరుకు దరఖాస్తు గడువును పొడిగించడమే కాకుండా, దరఖాస్తు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ పలు నిబంధనలను సడలించింది. ఈ అవకాశాన్ని అర్హులైన లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలని నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శేఖర్ రెడ్డి తెలిపారు.

**--- మార్గదర్శకాలు ఇవే....**

దరఖాస్తుకు ఆఖరి తేదీ... పింఛన్ల మంజూరు కోసం దరఖాస్తులు సమర్పించడానికి ఆఖరి తేదీని ఈనెల 15 వరకు పొడిగించారు. ఒంటరి మహిళలు... తహసీల్దార్ లేదా మున్సిపల్ కమిషనర్ జారీ చేసే "స్థానిక విచారణ నివేదిక" ( అప్‌లోడ్ చేయడం ఇకపై ఐచ్ఛికం. వితంతువులు.. భర్త మరణ ధృవీకరణ పత్రం అప్‌లోడ్ చేయడం, అలాగే మరణించిన భర్త ఆధార్ వివరాలు నమోదు చేయడం కూడా ఐచ్ఛికమే.

?దివ్యాంగులు.. సదరమ్ డేటాబేస్ నుండి ఆధార్ ఆధారంగా బ్యాకెండ్ ద్వారా వివరాలను నేరుగా సేకరిస్తారు. సదరమ్ సర్టిఫికేట్ అప్‌లోడ్ నిబంధన దరఖాస్తుల మొదటి రోజు నుంచే వర్తిస్తుంది.?కేటగిరీ మార్పు / కొత్త డేటా ఎంట్రీ.. గతంలో పింఛన్ మంజూరై, లబ్ధిదారుడు మరణించడం వంటి వివిధ కారణాల వల్ల నిలిచిపోయిన కుటుంబాల్లో, కొత్తవారు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చు. గతంలో చూపే "ఆధార్ వివరాలు ఇప్పటికే ఉన్నాయి" అనే సాంకేతిక సమస్యను పరిష్కరించి, కొత్త డేటా ఎంట్రీకి అవకాశం కల్పించారు. కల్లు గీత కార్మికులు.. వ్యక్తిగతంగా లేదా సొసైటీ సభ్యులుగా ఉన్నవారు డిస్ట్రిక్ట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ / సిఐ జారీ చేసిన "చెట్టు లేదా సొసైటీ మెంబర్‌షిప్" సర్టిఫికేట్/ఐడీ కార్డును అప్‌లోడ్ చేయాలి. చేనేత కార్మికులు.. ఏడి హ్యాండ్లూమ్స్ జారీ చేసిన అధికారిక సర్టిఫికేట్ లేదా గుర్తింపు కార్డును తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

?పరిశీలనాధికారుల వెరిఫికేషన్.. ఆన్‌లైన్ డేటా ఎంట్రీ సమయంలో అవసరమైన సర్టిఫికేట్లను అప్‌లోడ్ చేయలేకపోయినవారు, విచారణకు వచ్చే పరిశీలనాధికారి కి నేరుగా సమర్పించవచ్చు.

?ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి డిఆర్డిఓ, అధికారులందరికీ ప్రత్యేక సెర్చ్ సదుపాయాన్ని కల్పించారు. సడలించిన నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులందరూ ఈనెల 15 లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# పోచంపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**అక్షరకలం బీబీనగర్**

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ యూత్ -విద్యార్థి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పోచంపల్లి చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, జక్కి నగేష్, మంచాల రవికుమార్ తదితరులు మాట్లాడారు. యూత్ డిక్లరేషన్, జాబ్ క్యాలెండర్, రూ.4,000 నిరుద్యోగ భృతి హామీలను ప్రభుత్వం విస్మరించింది. జీవో 7 పేరుతో పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. గత కెసిఆర్ హయాంలో జరిగిన పల్లె, పట్టణ ప్రగతి పనులు ఇప్పుడు నిలిచిపోయాయని ఆరోపించారు. ?శనివారం భువనగిరిలో నిర్వహించే భారీ ర్యాలీకి యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ 'సమరభేరి'



**అక్షరకలం, చండూరు :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమై ప్రజలను నట్టేట ముంచిందని విమర్శిస్తూ నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరులో బీఆర్ఎస్ శ్రేణులు భారీ 'సమరభేరి' సభను నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి రాకేశ్ రెడ్డి, నాయకురాలు పాల్వాయి స్రవంతి తదితరులు పాల్గొని మాట్లాడారు. వర్షాలు లేక, సాగునీరు, యూరియా అందక పత్తి చేలు ఎండిపోతుంటే రైతుల కష్టాలను స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పట్టించుకోవడం లేదని, కేవలం మంత్రి పదవి కోసమే ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని కూసుకుంట్ల ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన రూ. 2,500 మహిళా సాయం, రూ. 500 కే గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, రూ. 4,000 పింఛన్ వంటి గ్యారెంటీలేవీ అమలుకు నోచుకోలేదని, కేసీఆర్ హయాంలో ఉన్న నిరంతర విద్యుత్, తాగునీరు మళ్లీ అటకెక్కాయని ధ్వజమెత్తారు. హామీలపై ప్రశ్నించిన శివ అనే కార్యకర్తను అక్రమంగా నిర్బంధించడాన్ని ఖండిస్తూ, పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరించడం మానుకోవాలని, లేదంటే ఖాకీ చొక్కాలు తీసేసి పార్టీ కండువాలు కప్పుకోవాలని హెచ్చరించారు. ఈ సభలో పలువురు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

## గుగులోత్ రాజారామ్ ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు

**తుంగతుర్తి సెప్టెంబర్ 4 (అక్షర కలం)**

సెప్టెంబర్ 6 7 8 తేదీలలో కరీంనగర్లో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగో మహాసభలు విజయవంతం చేయాల నీ గుగులోత్ రాజారామ్ ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపునిచ్చారు . శుక్రవారం ఏఐటియుసి తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ లో సెప్టెంబర్ 6న జరుగు కార్మిక ప్రదర్శనము జయప్రదం చేయాలని ఆయన కార్మికుల లోకానికి పిలుపునిచ్చారు.7,8 తేదీలలో ప్రతి నిధుల మహాసభ జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన స్పష్టమైన వైఖరితో అజెండాతో ముందుకు వెళుతున్న ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని అలాంటి సంఘం మహాసభలను జయప్రదం చేయడం ద్వారా ఈ దేశంలో రాష్ట్రంలో పరిపాలిస్తున్న పాలకుల యొక్క పనితీరును మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమంలో దిశా నిర్దేశం చేసే విధంగా ఈ మహాసభలు జరుగుతున్నాయని కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ పేరుతో నల్ల చట్టాలను ముందుకు తీసుకువస్తుందని ఆ చట్టాలను రద్దు చేసే వరకు మా పోరాటం ఆగదనే విధంగా తీర్మానాలు చేపడతామని అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు విధానానికి స్కీమ్ వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బొంకూరు శ్యాంసుందర్, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి, నరసయ్య , నజీర్ , వెంకన్న ,ఆంధ్రయ, హైమద్ ,ఖదీర్, శ్రీనివాస్, సత్యం ,బిక్షపతి, యాకు బ్ ,సైదులు ,మహేష్, నరేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ ఎన్ని యాత్రలు చేసినా ఫలితం శూన్యం

**--ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

**--కాంగ్రెస్ 1000 రోజుల పాలన విజయోత్సవం**

**--బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపు**

**అక్షరకలం ఆలేరు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని, సంక్షేమం - అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సాధనలు, బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టారు. రైతు సంక్షేమానికి రూ. 1.68 లక్షల కోట్లు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ. 21,000 కోట్ల



రుణమాఫీ, రూ. 36,000 కోట్ల రైతు భరోసా, సన్నవడ్లకు రూ. 500 బోనస్ అందించామని తెలిపారు. గత యాసంగిలో 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి పంజాబ్‌ను అధిగమించి దేశంలోనే తెలంగాణను నంబర్--1గా నిలిపామన్నారు. కేటీఆర్ పాదయాత్ర వెనుక భయం... పార్టీలో హరీష్ రావు ప్రభావం పెరుగుతుండటంతో తన రాజకీయ భవిష్యత్తుపై కేటీఆర్‌లో ఆందోళన మొదలైందని, 'బావ వెన్నుపోటు పొడుస్తాడన్న భయంతోనే' కేటీఆర్ పాదయాత్రకు ప్రణాళికలు వేస్తున్నారని వ్యాఖ్యానించారు. కేటీఆర్ ఎన్ని యాత్రలు చేసినా ఫలితం శూన్యమని ఎద్దేవా చేశారు. ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్... కేసీఆర్ బస్సు యాత్ర చేసే ముందు ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ సమావేశాలకు రావాలని, జీతం తీసుకుంటూ ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం సరికాదని విమర్శించారు. నీటి సరఫరాపై బాధ్యతాయుత నిర్ణయం.. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడంతో ప్రాజెక్టుల నీటిని తాగునీటి అవసరాలకు జాగ్రత్తగా వాడుతున్నామని, రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని కేటీఆర్ చూస్తున్నారని మండిపడ్డారు. ?వాస్తవ పరిస్థితులను గ్రహించి కేటీఆర్ తప్పుడు ప్రచారాలను, నీచ రాజకీయాలను తిప్పికొట్టాలని ప్రజలకు, రైతులకు ఆయన పిలుపునిచ్చారు.

# హామీలు నెరవేర్చాకే అడుగుపెట్టండి

**సీఎం నకిరేకల్ సభపై**

**సీఐటీయూ డిమాండ్**

**సిపిఎస్ రద్దు, రూ.26 వేల కనీస వేతనం సహా కార్మిక డిమాండ్లపై నకిరేకల్ వేదికగా స్పష్టత ఇవ్వాలి**

**అంగన్‌వాడీలకు రూ.18 వేలు, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**

**సీఎం పర్యటన వేళ సీఐటీయూ జిల్లా కమిటీ డిమాండ్**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్లగొండ జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి ఉద్యోగ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తామని నకిరేకల్ సభలో ప్రకటించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి, ఎండి సలీం కోరారు. శుక్రవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించి జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మరియు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికులకు ప్రకటించిన హామీల అమలుకు నకిరేకల్ బహిరంగ సభలో





ముఖ్యమంత్రి కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని ప్రకటించాలని డిమాండ్ చేశారు ఉద్యోగ కార్మిక సంఘాల ప్రధాన డిమాండ్ సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను కొనసాగించాలని అందుకోసం కేంద్రంపై పోరాడుతామని ముఖ్యమంత్రి ప్రకటించాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా లో వేలాదిమంది కార్మికుల వేతనాల నుండి ఈఎస్ఐ ప్రీమియం కటింగ్ చేస్తున్నప్పటికీ వైద్యం పొందలేని స్థితిలో ఉన్నారని జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు ఈఎస్ఐ,పీఎఫ్, ప్రమాద బీమా పెన్షన్ సౌకర్యం కల్పిస్తూ హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇండ్లు లేని హమాలీలకు హమాలీ కాలనీలు నిర్మిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం ఇండస్థలాల కోసం స్థలం సేకరించి 120 గజాల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అంగన్వాడి,ఆశ కార్యకర్తలకు 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ కోసం పిలిచిన టెండర్లను ఉపసంహరించుకుంటున్నట్లు నకిరేకల్ సభలో ప్రకటించాలని డిమాండ్ చేశారు.వివో ఏ, మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల వేతనం ఇస్తామని హామీని అమలు చేస్తున్నట్లు ప్రకటించాలని కోరారు. ఆర్టీసీ ఎలక్ట్రిసిటీ శాఖలలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగ భద్రత కోసం చేపట్టిన సమ్మె సందర్భంలో ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరికీ ప్రతినెల 1వ తేదీనే వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కాంట్రాక్టు విధానం రద్దుచేసి పర్మినెంట్ చేయాలని ఆలోపు కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్,కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికుల పిఆర్సి, పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రాష్ట్రంలో అమలు చేయలేమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, రూల్స్ రూపొందించడం ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, డబ్బికార్ మల్లేష్, లకపాక రాజు, దండెంపల్లి సత్తయ్య, అవుతా సైదులు, చింతపల్లి బయన్న సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య,ఏర్పుల యాదయ్య, పెంజర్ల సైదులు, అవుట రవీందర్,ధీరావత్ రవి నాయక్, షేక్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి నిరసన సభకు తరలిన బిఆర్ఎస్ నేతలు

**మందమర్రి, సెప్టెంబర్ 04 అక్షర కలం:**

కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనలో మహిళలకు స్కూటీలు, వృద్ధులు వికలాంగులకు పెన్షన్లు అందించకుండా మోసం చేస్తోందని ఆరోపిస్తూ, శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని క్యాతనపల్లి లోని ఆర్కే సిఓఏ క్లబ్ లో నిర్వహిస్తున్న నిరసన సభకు పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ఈ నిరసన కార్యక్రమానికి జిల్లా మాజీ అధ్యక్షుడు, చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అధ్యక్షత వహిస్తుండగా, ముఖ్య అతిథిగా తుల



ఉమా హాజరవుతున్నారని తెలిపారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, వికలాంగుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకే ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టిబిజికేఎస్, కార్యకర్తలు, వార్డు అధ్యక్షులు, యువజన, విద్యార్థి, మహిళా, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# పాన్‌షాప్ చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

**మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం.. కోర్టుకు తరలించిన పోలీసులు**

**గద్వాల్ టౌన్ అక్షరకలం**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని విష్ణుప్రియ హోటల్ సమీపంలో ఆగస్టు 31వ తేదీ ఉదయం జరిగిన పాన్‌షాప్ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. చోరీకి పాల్పడినట్లు అనుమానిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు ఎస్సై కల్యాణ్‌కుమార్ తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతని పేరు ఆశోక్, వనపర్తి ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆగస్టు 31న విష్ణుప్రియ హోటల్ సమీపంలోని పాన్‌షాప్‌లో జరిగిన చోరీకి తానే పాల్పడినట్లు నిందితుడు అంగీకరించినట్లు ఎస్సై తెలిపారు.నిందితుడి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కల్యాణ్‌కుమార్ పేర్కొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

### --- అధికారుల సమన్వయంతో పర్యటనను విజయవంతం చేయాలి

### --జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

అన్ని శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ కోరారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నకిరే కల్ పర్యటన నేపథ్యంలో శుక్రవారం అయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, భద్రతాధికారులు, జిల్లా అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొననున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పర్యటించనున్న ప్రదేశాలు,హెలిప్యాడ్, తదితర స్థలాలను,పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నూతన ప్రాంతీయ వైద్యశాలలోని సమావేశ మందిరంలో భద్రతాధికారులతో కలిసి ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో





సమీక్ష నిర్వహించారు. ముందుగా భద్రత అధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోతుపాట్లు లేకుండా చూసుకోవాలని, ఏర్పాట్లన్ని. శుక్రవారం రాత్రిలోగా పూర్తి చేయాలని , రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా చేయనున్న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించిన వివరాలను వెంటనే నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే వివిధ శాఖల ద్వారా ముఖ్యమంత్రి పర్యటన విధులకు కేటాయించిన ఉద్యోగుల వివరాలతో కూడిన జాబితాను ఫోన్ నెంబర్లతో సహా సమర్పించాలన్నారు. అలాగే పబ్లిక్ మీటింగ్, డయాస్, శానిటేషన్ రోడ్డుపై గుంతలు పూడ్చడం,తదితర పనులన్నీ పూర్తిచేయాలని చెప్పారు. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ వివిఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి దిగినది మొదలుకొని కార్యక్రమాలన్ని ముగించుకుని తిరిగి వెళ్లిపోయే వరకు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రాంతీయ వైద్యశాల, పబ్లిక్ మీటింగ్, ఇతర అన్ని ప్రదేశాలలో పోలీస్ ద్వారా జారీ చేయబడిన పాసులు ఉన్న వారిని మాత్రమే అనుమతించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాన్వాయ్,పోలీస్ భద్రత, అంబులెన్స్, వైద్య సదుపాయాలు అన్ని సిద్ధంగా ఉంచాలని చెప్పారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీలు ముందుగా వి వి ఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ను పరిశీలించి పనులు పూర్తవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు . ప్రాంతీయ వైద్యశాలలో వైద్యశాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం రాజీవ్ గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించడమే కాకుండా, వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాల ఏర్పాటు,అలాగే బారికేడింగ్, ఇతర ఏర్పాట్లపై తగు సూచనలను జారీ చేశారు. శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి , రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, అదనపు ఎస్పీ రమేష్, నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, డీఎస్పీ లు శివరాంరెడ్డి, శ్రీనివాసరావు, డి సి హెచ్ ఎస్ మాతృనాయక్ ,ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులు, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, అన్ని శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# టీచర్ల విదేశీ పర్యటనల్లో నిబంధనలు గాలికి

### విద్యాశాఖ ఎంపికలపై తీవ్ర దుమారం..

విదేశీ విద్యా విధానాల అధ్యయనం పేరిట ఉపాధ్యాయులు, అధికారుల ఎంపిక ప్రక్రియలో పాఠశాల విద్యాశాఖ తానే స్వయంగా రూపొందించిన మార్గదర్శకాలకు తిలోదకాలివ్వడం తీవ్ర దుమారానికి దారితీసింది. ప్రపంచస్థాయి బోధనా పద్ధతులను పరిశీలించేందుకు మొత్తం నాలుగు బృందాల్లో 160 మందిని ఫిన్లాండ్, జపాన్, సింగపూర్, వియత్నాం దేశాలకు పంపే ప్రణాళికలో భాగంగా ఇప్పటికే ఫిన్లాండ్ యాత్ర ముగియగా, తాజాగా ప్రకటించిన జపాన్, సింగపూర్ జాబితాలపై పెద్దఎత్తున అక్రమాల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అర్హతా నిబంధనలను యథేచ్ఛగా పక్కనపెట్టి పైరవీకారులకు, వివాదాస్పదులకు పెద్దపీట వేశారంటూ ఉపాధ్యాయ సంఘాలు భగ్గుమంటున్నాయి. విద్యాశాఖ నిర్దేశించిన ప్రాథమిక నిబంధనల ప్రకారం విదేశీ పర్యటనకు ఎంపికయ్యే ఉపాధ్యాయుడు పనిచేసే పాఠశాలలో కనీసం 100 మంది విద్యార్థుల సంఖ్య (రోల్) తప్పనిసరిగా ఉండాలి. అయితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేవలం 49 మంది విద్యార్థులు మాత్రమే ఉన్న ప్రాథమిక పాఠశాల టీచర్‌ను సింగపూర్ టూర్‌కు, అలాగే 100 కంటే తక్కువ విద్యార్థులున్న మరో పాఠశాల స్కూల్ అసిస్టెంట్‌ను జపాన్ పర్యటనకు నిబంధనలకు విరుద్ధంగా ఎంపిక చేశారు. నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తారనే ఉద్దేశంతో వేలాదిమంది అర్హులైన ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోలేదని, నిబంధనల్లో సడలింపులు ఉన్నప్పుడు బహిరంగంగా ఎందుకు




వెల్లడించలేదని సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. మరోవైపు ఎలాంటి విచారణలు, ఆరోపణలు, క్రమశిక్షణ చర్యలు ఎదుర్కోని వారినే పంపాలన్న నిబంధనను కూడా గాలికొదిలేశారు. గతంలో నకిలీ మెడికల్ బిల్లుల వ్యవహారంలో సస్పెండై, మూడు ఇంక్రిమెంట్ల కోత శిక్ష అనుభవించిన ఓ స్కూల్ అసిస్టెంట్‌కు సింగపూర్ టూర్ ఖరారు చేయడం విద్యా వర్గాలను విస్మయానికి గురిచేసింది. న్యాయస్థానంలో కేసు వీగిపోయిందని అధికారులు సమర్థించు కుంటున్నప్పటికీ, అంతర్జాతీయ వేదికపై రాష్ట్ర ప్రతిష్టను చాటే ప్రతినిధులకు కనీస నైతిక ప్రమాణాలు ఉండవద్దా అని విద్యావేత్తలు నిలదీస్తున్నారు.అధ్యయనం ద్వారా పొందిన అనుభవాన్ని రాష్ట్ర విద్యా వ్యవస్థకు ఎక్కువ కాలం అందించేందుకు వీలుగా 55 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని నిర్దేశించగా, అధికారుల విషయంలో ఆ నిబంధనను పూర్తిగా అటకెక్కించారు. పదవీ విరమణకు కేవలం ఏడాది మాత్రమే సర్వీసు మిగిలి ఉన్న ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ఇన్‌ఛార్జ్ ఎంఈఓను జపాన్ పర్యటనకు ఎంపిక చేయడం విమర్శలకు తావిచ్చింది. అధికారుల విభాగానికి వయోపరిమితి వర్తించదంటూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ సమర్థించుకోవడాన్ని ఉపాధ్యాయులు తీవ్రంగా తప్పుబడుతున్నారు. ఉపాధ్యాయు లకైతే ఒక న్యాయం, అధికారులకైతే మరో న్యాయమా అని మండి పడుతున్నారు.దీనికి తోడు వివిధ ఆరోపణలపై విచారణ ఎదుర్కొంటున్న ఇద్దరు అధికారుల పేర్లను తొలుత జాబితాలో చేర్చి, వివాదం చెలరేగాక గుట్టుచప్పుడు కాకుండా మార్చడం చూస్తే ఎంపిక ప్రక్రియలో పారదర్శకత ఏమాత్రం లేదని స్పష్ట మవుతోంది. తక్షణమే ఈ వివాదాస్పద జాబితాను రద్దు చేసి, నిబంధనలకు లోబడి అర్హులైన ప్రతిభావంతులకు న్యాయం చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.వెళ్లే ఉపాధ్యాయులు కూడా విహారయాత్ర కోసం వెళ్లినట్లు కాకుండా ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయకుండా అక్కడ అధ్యయనం చేసిన విషయంపై తగిన చర్చలు జరిపి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉండాలని విద్యావేత్తలు కోరుతున్నారు.

# భూభారతి పేరిట భూహారతి: పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్

22ఏ నిషేధిత జాబితాపై రేవంత్ సర్కార్‌పై బీజేపీ ధ్వజం ధరణి పోయి భూభారతి వచ్చినా పాలకుల ధోరణి మారలేదని, భూభారతి పేరిట పేదల భూములకు ప్రభుత్వం హారతి పడుతోందని బీజేపీ పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ తీవ్రస్థాయిలో మండిపడింది. శామీర్‌పేటలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. మినీ ఇండియాగా పిలిచే మల్కాజిగిరి పరిధిలో రేవంత్ రెడ్డి సర్కార్ పుణ్యమా అని వందలాది కాలనీలను 22ఏ నిషేధిత జాబితాలోకి నెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు ఎన్నో ఏళ్లుగా ఉన్న పి అండ్ టి కాలనీ, మహేంద్రహిల్స్ వంటి ప్రాంతాలను సైతం 22ఏ కింద చేర్చడంతో ప్రజలు తమ ఇళ్లను అమ్ముకోలేక, అత్యవసరాలకు బ్యాంకు రుణాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రపంచ చరిత్రలో హిట్లర్‌ను ఒక దుర్మార్గుడిగా ఎలా గుర్తు పెట్టుకుందో, తెలంగాణ ప్రజలు కూడా రేవంత్ రెడ్డిని అలాగే గుర్తుపెట్టుకుంటారని నేతలు ఘాటుగా విమర్శించారు.ప్రస్తుతం రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తోందని దుయ్యబట్టారు. తాము 22ఏ నిబంధనను పూర్తిగా రద్దు చేయాలని కోరడం లేదని, పేదల ఇళ్లు, భూములను మాత్రమే ఆ నిషేధిత జాబితా నుండి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 లక్షల మంది ప్రజలు ఈ నిర్ణయం వల్ల బాధితులుగా మారారని తెలిపారు. ఈ తప్పిదానికి అధికారులే కారణమైతే వారిని సర్వీస్ నుంచి తొలగించాలని, ప్రభుత్వ పెద్దలే బాధ్యులైతే వెంటనే రాజీనామా చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా నంగనాచి మాటలు మానుకుని పేదల ఆస్తులపై నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని హెచ్చరించారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో నష్టపోయిన బాధితుల పక్షాన నిలబడి రాజీలేని పోరాటం చేస్తామని నేతలు తేల్చిచెప్పారు. ఈ సమస్యపై ప్రభుత్వ కళ్లు తెరిపించేందుకు ఈ నెల 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భారీ నిరసన దీక్ష చేపడుతున్నట్లు ప్రకటించారు. 22ఏ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు, ప్రజలు 5వ తేదీ ఉదయం 10 గంటల కల్లా వేలాదిగా ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌కు తరలివచ్చి ఈ దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజే ఏ)జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సయ్యద్ ఖాసీం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :



తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ సయ్యద్ ఖాసీం( అక్షిత దిన పత్రిక బ్యూరో చీఫ్ ) నియమితులయ్యారు. టీజేఏ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా టీజేఏ జిల్లా అధ్యక్షులు జి నాగ స్వామి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖాసీం మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు నాగ స్వామికి టీజేఏ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# కేసీఆర్ చాలా మంచోడు

### హుందాగా రిసీవ్ చేసుకునేవారు

### కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్,

మంత్రివర్గం నుంచి బర్తరఫ్‌కు గురైన కొండా సురేఖ వరుస ఇంటర్వ్యూలతో కాంగ్రెస్ సర్కార్‌పై, పార్టీ అంతర్గత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆమె ప్రశంసల వర్షం కురిపించడం... ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండేదన్న ప్రశ్నకు సురేఖ స్పందిస్తూ... “కేసీఆర్ గారు చాలా మంచి వ్యక్తి. తమను ఎప్పుడు కలిసినా ఎంతో గౌరవంగా, హుందాగా రిసీవ్ చేసుకునేవారు” అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీలో పనిచేసినన్ని రోజులు కేసీఆర్‌తో తమకు ఎలాంటి విభేదాలు రాలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం అడిగిన వెంటనే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. నాడు కొండా మురళికి ఎమ్మెల్సీ పీఠం దక్కకుండా పార్టీలోని కడియం శ్రీహరి వంటి కొందరు సీనియర్ నేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, కానీ కేసీఆర్ స్వయంగా జోక్యం చేసుకుని మిగిలిన వారి నామినేషన్లను ఉపసంహరింపజేసి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూశారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తీవ్ర అసంతృప్తితో, బర్తరఫ్ వేటుతో బయటకు వచ్చిన కొండా సురేఖ.. కేసీఆర్ పాలనను, ఆయన వ్యక్తిత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తడం వెనుక రాజకీయ ప్రాధాన్యత ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. కేసీఆర్‌పై సురేఖ చేసిన సానుకూల వ్యాఖ్యల నేపథ్యంలో కొండా దంపతులు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి... బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందా? అనే ప్రచారం జోరందుకుంది.

# కొండా సురేఖను తొలగించారు.. పొంగులేటి సంగతి ఏమిటి?:

### బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్,

తనను వ్యక్తిగతంగా విమర్శించారనే కారణంతోనే కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్... 22ఏ నిషేధిత భూముల పేరిట రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను, రైతులను పట్టి పీడిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి, పొంగులేటికి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల పట్టా భూములను ఆదరాబాదరాగా నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే... కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ పరిధిలోనే ఉందని, తన ఇల్లు జాబితాలో పడగానే రాత్రికి రాత్రే ఆంక్షలు తొలగించుకున్న రేవంత్ రెడ్డి... పేద ప్రజల భూములకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కాగజ్‌నగర్ నియోజకవర్గంలోనే ఏకంగా 42,867 ఎకరాల రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో బందీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితాలోని పేదల భూములను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూ సమస్యలపై ప్రశ్నిస్తున్న రైతులను



కబ్జాదారులు అని సంబోధిస్తూ అవమానించిన రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భూములు 22ఏ జాబితాలోకి వెళ్లడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నాయని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక కబ్జాల రాజ్యమా అని నిలదీశారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# శ్రీకృష్ణుని చరితం...ఆచరణ నీయం....

- శ్రీశ్రీశ్రీ శఠకోపముని రామానుజ జీయర్ స్వామి.....
- రంగంపేట రంగనాయక స్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు....





కొల్చారం,సెప్టెంబర్ 04(అక్షర కలం)

జగద్రక్షకుడిగా శ్రీకృష్ణుని చరితం ఆచరణీయమని శ్రీశఠకోప సిద్ధాంత పీఠం, శ్రీ విల్లిపుత్తూర్ మనవాళ మహాముని సన్నిధి,23వ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శఠకోపముని రామానుజ జీయర్ స్వామి వారు పేర్కొన్నారు.శుక్రవారం మండల వ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టం వేడుకలు కన్నుల పండుగ జరిగాయి. మండలంలోని రంగంపేట శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఉదయం మంజీరా నది నుండి జలాలను తీసుకువచ్చారు. పంచామృతాలు, మంజీరా జలాలతో స్వామివారికి శ్రీశ్రీశ్రీ శఠకోపముని రామానుజ జీయర్ స్వామి వారు అభిషేకం నిర్వహించారు.అనంతరం శ్రీ రంగనాయక స్వామి,ఆళ్వార్ ఆచార్య తిరుమంజనం.శ్రీ రుక్మిణి సత్యభామ సమేత చతుర్భుజ కృష్ణుడు కి నవ కలశస్థాపన, తిరుమంజనం జరిపారు. అనంతరం స్వామివారికి అలంకారం,శ్రీ కృష్ణ అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు.చిన్నారులచే ఉట్లోత్సవం,స్వామివారికి పల్లకీ సేవ,దీపోత్సవం ఊంజల్ సేవ,ఏకాంత సేవా కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాధారణ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముచ్చింతల్ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి శిష్య బృందం, ఆలయ భజన మండలి, ఆలయ అభివృద్ధి సమితి, రంగంపేట గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ సేవలు...

- మానవత్వపు చిరునామాగా నిలుస్తున్న యువనేత....
- చేగుంట మండల వ్యాప్తంగా అపన్నహస్తం....
- యువతకు ఆదర్శం-రేపటి ఆశాకిరణం....



మెదక్, సెప్టెంబర్04(అక్షర కలం)

మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలంలోని చందాయిపేట గ్రామానికి చెందిన నిరుపేద మహిళ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో స్కావెంజర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీ మతి భీమని లక్ష్మి కీర్తిశేషులు నరసింహులు గారి కనిష్ట పుత్రిక కుమారి తేజ గారి వివాహము నిశ్చయమైనది , గ్రామ ప్రజల ఆశీర్వాదంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొన్న చందాయిపేట గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి శ్రీ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ వారి కుమారి తేజ గారి వివాహమునకు 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామంలో శుభ అశుభ కార్యక్రమాలలో తన వంతు ఆర్థిక సహాయం ఎల్లవేళలా లా ఉంటుందని, తన గ్రామం రుణం తీర్చుకునే అవకాశం ఎప్పుడు వచ్చినా వినియోగించుకొని అందరికీ బాసటగా ఉంటానని వారి సందర్భంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ ఆర్థిక సహాయ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎర్రబాలమల్లు, మాజీ కో ఆప్షన్ లావణ్య, ఎర్ర దుర్గయ్య , కుంటెల్లి నరసింహులు , మరియు గ్రామస్తులు , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి పోలీస్ విధులపై అదనపు ఎస్పీ ఆకస్మిక తనిఖీ....

- పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్, బీట్ సిబ్బంది విధుల పరిశీలన....
- అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా....
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్.....

మెదక్, సెప్టెంబర్ 04(అక్షర కలం)



రాత్రి వేళల్లో పోలీసు సిబ్బంది నిర్వహిస్తున్న పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్, బీట్ డ్యూటీలను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో పర్యటించి విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరును పరిశీలించారు. ప్రధాన రహదారులు, కూడళ్లు, జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని,అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచాలని అదనపు ఎస్పీ ఆదేశించారు.అనుమానితుల వివరాలను ఫింగర్‌ప్రింట్ ఆధారిత పాపిలాన్ డివైస్ ద్వారా పరిశీలించాలని సూచించారు. వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కొత్తగా బస చేస్తున్న వారి వివరాలను పరిశీలించాలని సూచించారు. బీట్ సిబ్బంది తమ పరిధిలోని కాలనీలు, ప్రధాన కూడళ్లు, రహదారుల్లో విస్తృతంగా పర్యటిస్తూ నేరాల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. దొంగతనాలు, ఇతర ప్రాపర్టీ నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు చర్యలతో నేరాలను అరికట్టాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. విధుల్లో ఉన్న సిబ్బంది బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని అదనపు ఎస్పీ తెలిపారు.

## మెరిడియన్‌లో ముద్దుల కృష్ణుల సందడి

బృందావనాన్ని తలపించిన కృష్ణాష్టమి వేడుకలు

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్04:

మెరిడియన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు,రాధ వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకున్నారు. నృత్యాలు,పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం బృందావనాన్ని తలపించింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి జీవితం, ధర్మం,సత్యం,ధైర్యం వంటి విలువలను విద్యార్థులకు వివరించారు.పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజా వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ రాజేందర్ రెడ్డి,సౌజన్య మాట్లాడుతూ విద్యతో పాటు భారతీయ సంస్కృతి,నైతిక విలువలను విద్యార్థులకు అందించడం ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు,సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు




## వైభవంగా వాసవి మాత దేవాలయ,శిఖర యంత్ర ప్రతిష్టాపన వేడుకలు

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..



సంగారెడ్డి పట్టణ సమీపంలో గల వాసవి కన్యకా పరమేశ్వరి మాత దేవాలయ శిఖర,యంత్ర స్థాపన వేడుకలు శుక్రవారం వాసవి మహాసంస్థాన్ అధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి వైదిక నిర్వహణలో ప్రతిష్టాపన కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ.. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కృపాకటాక్షాలతో అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయానికి ఆర్యవైశ్యులతో పాటు అన్ని కులాలు కూడా రావాలని కోరారు. ఆలయ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని చెప్పారు. ఆయన మాట్లాడుతూ తన గతాన్ని గుర్తు చేసుకొని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తాను ఇప్పుడు అనుభవిస్తున్న సుఖాలకు సంతోషాలకు ఆ అమ్మవారి ఆశీర్వాదాలు కారణం అని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు ఆమేటి పాండయ్య, కార్యదర్శి ఇల్లింతల రాజు, కోశాధికారి జూలకంటి మల్లేశం, ఉపాధ్యక్షుడు మ్యాడం రాధాకిషన్, అమేటి మహేందర్, కార్యనిర్వక కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్, ఆలయ కమిటీ సభ్యులు జూలకంటి బుచ్చిలింగం, సరఫ్ భు కుమార్, పుల్లూరి ప్రకాష్, గుండ్లపల్లి నరేష్ కుమార్, అమేటి భాస్కర్, కిట్టు, నామ భాస్కర్ పాల్గొన్నారు.

## జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో మాదిగల సమస్యలను ప్రస్తావించాలని అధికార ప్రతిపక్షాలను కోరిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ మాదిగ

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 04:

జరగబోయే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మాదిగల



సమస్యలను ప్రస్తావించాలని సిద్దిపేట నియోజకవర్గ యం ర్ పి స్ ఇంచార్జ్ దేవులపల్లి రాజేందర్ అధికార, ప్రతిపక్ష పార్టీలను కోరారు. నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం దళితులకు అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు చేయాలని అన్నారు. ఎస్సీ లకు కేటాయించిన నిధులను ఎస్సీల సంక్షేమం కోసమే ఖర్చు పెట్టాలని తెలిపారు. దళిత పారిశుధ్య కార్మికులకు నెలకు రూ. 25 వేల వేతనం చెల్లించాలని. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూ పంపిణీ చేయాలని సూచించారు. లేదంటే అక్టోబర్లో హైదరాబాద్ లో నిర్వహించనున్న మహాగర్జన కార్యక్రమంలో మా సత్తా ఏమిటో చూపిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు, మండల అధికార ప్రతినిధి దేవలపల్లి కృష్ణ, పల్లటి రాజు, దేవులపల్లి సురేష్,బాలయ్య, కనకయ్య,రాములు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వంగ రాజేశ్వర్ రెడ్డి



అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 04:

కొండపాక గ్రామానికి చెందిన మంచాల మల్లయ్య యాదవ్ కుమారుడు ప్రసాద్ వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా వంగ రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో, అన్యోన్యంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం మంచాల మల్లయ్య యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంధు మిత్రులు, గ్రామ ప్రజలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సిద్దిపేట జిల్లా ఉపాధ్యాయునికి అరుదైన గౌరవం

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా చేగూరి దేవరాజ్ ఎంపిక

అక్షర కలం సిద్ధిపేట సెప్టెంబర్ 04



ఉపాధ్యాయ వృత్తిలో నిస్వార్థ సేవలు అందిస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న సిద్దిపేట జిల్లాకు చెందిన ఉపాధ్యాయునికి రాష్ట్ర స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. నాంచారుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల (యూపీఎస్) లో ఎస్‌జీటీ గా విధులు నిర్వర్తిస్తున్న చేగూరి దేవరాజ్ రాష్ట్ర స్థాయి 'ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు'కు ఎంపికయ్యారు.బోధనలో నూతన పద్ధతులను అవలంబించడంతో పాటు,పాఠశాల అభివృద్ధిలో,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో ఆయన చూపుతున్న ప్రత్యేక చొరవకు ఈ గుర్తింపు లభించింది. విద్యా రంగంలో దేవరాజ్ చేస్తున్న విశేష కృషిని గుర్తించిన ప్రభుత్వం ఈ పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది.ఈ సందర్భంగా చేగూరి దేవరాజ్‌కు సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,తోటి ఉపాధ్యాయులు, నాంచారుపల్లి గ్రామస్తులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా అభినందనలు తెలిపారు. ఒక సాధారణ ఉపాధ్యాయుడిగా ప్రారంభమై రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందడం జిల్లాలోని విద్యావర్గాలకు గర్వకారణమని వారు కొనియాడారు. ఈ పురస్కారం తమ బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో విద్యార్థుల అభ్యున్నతికి మరింత అంకితభావంతో పనిచేస్తానని దేవరాజ్ ఈ సందర్భంగా తెలిపారు.

## అసెంబ్లీకి రాని కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలి

అంతగిరి ప్రాజెక్టు కట్టమైసమ్మ నుండి బైక్ ర్యాలీతో చిన్నకోడూరు అంబేద్కర్ విగ్రహానికి కు వినతిపత్రం అందజేత

బీఆర్ఎస్ శ్రేణుల్లో వణుకు పుట్టేలా ర్యాలీ తీసిన ఎ యం సి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 04:

అసెంబ్లీ సమావేశాలకు రాని మాజీ సీఎం కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మాజీ సీఎం, ఎమ్మెల్యే కెసిఆర్ ప్రతి పక్ష నాయకుడిగా ఉండి అసెంబ్లీకి ఏనాడు రాకుండా ఇప్పటి వరకు కోటి ఇరవై నాలుగు లక్షల జీతం తీసుకుంటున్న మాజీ సీఎం కెసిఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ ఆధ్వర్యంలో అల్లిపూర్ శివారులోని అంతగిరి రిజర్వాయర్ కట్ట మైసమ్మ దేవాలయం నుంచి కాంగ్రెస్ శ్రేణులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అల్లిపూర్ కమ్మర్లపల్లి మైలారం సలింద్రి గ్రామాల మీదుగా బైక్ ర్యాలీ చిన్నకోడూరుకు చేరుకుంది. మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హరీష్ రావు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టిఆర్ఎస్ పాలనలో జరిగిన మోసాలు అవినీతి నీతిని ఎండగాడుతూ ప్లే కార్డులతో ర్యాలీ కొనసాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ మీ పదేండ్ల పాలనలో తెలంగాణ ప్రజలకు దోఖా చేసిన పథకాల సంగతి ఏంటి అని ప్రశ్నించారు .!మీరు చేసిన అక్రమాల తాలూకు ఛార్జ్ షీట్ కాంగ్రెస్ ప్రజల ముందు ఉంచిందని మీ బాపును ఫామ్ హౌస్ కే పరిమితం చేసిందని తెలిపారు.కేసీఆర్ రాజీనామా చేస్తే మీరు తట్టుకోలేరని అంటున్న కేటీఆర్ మీ బాపు అసెంబ్లీకి వస్తే రేవంత్ అన్న ధాటికి తట్టుకోలేరని అందుకే అసెంబ్లీకి రావాలంటే భయపడుతున్నారని అన్నారు. కోట్లాది రూపాయల ప్రజా సొమ్ము కేసీఆర్ బాగోగులకు ఖర్చు అవుతోందని కానీ ప్రజలకు ప్రయోజనం మాత్రం శూన్యం అని అన్నారు. హరీష్ రావ్ ఎక్కడికి వెళ్ళినా 22ఎ భూముల గురించి మాట్లాడుతున్నారని దానికి ప్రధాన కారణం గతంలో వారు కబ్జా చేసుకున్న భూములు పేదలను మోసం చేసి రాయించుకున్న భూములకు వారి దగ్గర ఆధారాలు లేకనే అని. ఆ భూములు ఎక్కడపోతాయో అనే అర్హులైన వారు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని మీ వద్ద ఉన్న ఆధారాలతో జిల్లా కలెక్టర్ ను ఉన్నత అధికారులను కలిస్తే మీ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. కేవలం తమ సొంత భూములను కాపాడుకోవడం కోసం రైతులను యువతను హరీష్ రావ్ రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు.ఈ రోజు కదం తొక్కిన యువత రేపు సిద్దిపేట రాక్షస పాలనను తొక్కేస్తుందని త్వరలో మంచి రోజులు రాబోతున్నాయని తెలిపారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955




# మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులవ్వాలి.... పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

## మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిర మహిళాశక్తి పథకం అండ

## మహిళా సంఘాలకు అండగా ప్రభుత్వం.. వడ్డీలేని రుణాలు, ఉపాధి అవకాశాలు

## సత్తుపల్లిలో ఇందిర మహిళాశక్తి సదస్సు లో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన మంత్రి సీతక్క

**అక్షర కలం/ ఖమ్మం/ సత్తుపల్లి:**

మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా స్వతంత్రంగా జీవిస్తూ, ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులుగా మారాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మహిళల చేతుల్లో డబ్బు ఉండాలని, తమకు నచ్చిన విధంగా జీవించే ఆర్థిక స్వేచ్ఛను కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. శుక్రవారం సత్తుపల్లి పట్టణంలోని సిద్దారం రోడ్డులో గల ఎం.ఆర్. గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో 1000 రోజుల ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన ఇందిర మహిళాశక్తి సదస్సులో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌లతో కలిసి పాల్గొన్నారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారుఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరవుతున్నారంటే ప్రభుత్వంపై వారికి ఉన్న ప్రేమ, విశ్వాసానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కుటుంబ సభ్యులుగా భావిస్తూ, వారి ఆర్థిక స్వావలంబనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని మంత్రి తెలిపారు. మహిళలు తమకు నచ్చిన వ్యాపారాలను ప్రారంభించి, స్వయం ఉపాధి పొందుతూ కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు. ఇందుకోసం మహిళా సంఘాలకు ఏపీఎంలు, డీఆర్‌డీఓ అధికారులు అవసరమైన సహకారం అందిస్తారని చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి గత రెండున్నరేళ్లలో పంచాయతీరాజ్, మహిళా సంఘాల సంక్షేమం, తాగునీరు తదితర రంగాల్లో సుమారు రూ.300 కోట్ల వరకు నిధులు కేటాయించడం సంతోషంగా





ఉందన్నారు. ప్రతి పల్లె, గూడెం, తండా, వాడలో అవసరమైన సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మహిళా సంఘాలు కేవలం పొదుపు, రుణాలకే పరిమితం కాకుండా వ్యాపార రంగంలోకి రావాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళా ఆర్థిక పురోగతికి కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి మేడారం జాతర సందర్భంగా మహిళా సంఘాలకు సుమారు రూ. 6 కోట్ల మేర రుణ సహాయం అందించగా, మహిళలు కేవలం 15 రోజుల్లోనే సుమారు రూ.9 కోట్ల వ్యాపారం చేసి లాభాలు ఆర్జించారని గుర్తుచేశారు. సత్తుపల్లిలో కూడా టిఫిన్ సెంటర్లు, క్యాంటీన్లు, డెయిరీ, పౌల్ట్రీ, సోలార్, కుట్టు యూనిట్లు, స్థానికంగా లభించే అటవీ ఉత్పత్తుల ఆధారంగా వివిధ వ్యాపారాలు ప్రారంభించాలని సూచించారు. స్థానికంగా లభించే ఉత్పత్తులను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి విక్రయిస్తే మహిళలకు మంచి ఆదాయం వస్తుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, కలెక్టరేట్లు, ఇతర ప్రజలు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో మహిళా సంఘాలతో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో మహిళలు క్యాంటీన్ల ద్వారా నెలకు రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, రుణాలపై వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రుణ బీమా సదుపాయం కల్పిస్తూ, రుణం తీసుకున్న సభ్యురాలు మరణించిన సందర్భంలో నిర్దిష్ట పరిమితి వరకు రుణాన్ని మాఫీ చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రమాదవశాత్తు మహిళలు మరణించినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ.10 లక్షల వరకు సహాయం అందిస్తున్నామని చెప్పారు.

**మహిళలకు ఆత్మగౌరవ భవనాలు**

మహిళా సంఘాల సమావేశాలు చెట్ల కింద లేదా ఇతరుల ఇళ్ల వద్ద నిర్వహించాల్సిన పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వీవో భవనాలను నిర్మిస్తోందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక వీవో భవనాలు మంజూరు చేశామని, ఇంకా అవసరమైన భవనాలను కూడా మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా సమాఖ్యల కోసం రూ. 5 నుంచి రూ.7 కోట్ల వ్యయంతో భవనాలను నిర్మిస్తున్నామని, మహిళల శిక్షణ, సమావేశాలు, వ్యాపార కార్యకలాపాలకు అవి ఉపయోగపడతాయని చెప్పారు.

మహిళల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యతమహిళలకు అక్షరాస్యత కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లోని నిరక్షరాస్యులందరికీ చదువు నేర్పించాలన్న లక్ష్యంతో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. మహిళలు విద్యావంతులై, తమ పిల్లలను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని సూచించారు.

ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు స్వేచ్ఛ మహిళలు అత్యవసర సమయాల్లో తమ పనుల కోసం ఎక్కడికైనా స్వేచ్ఛగా వెళ్లే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు మహిళలు సులభంగా ప్రయాణించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గరకి నాగేశ్వర్రావు ని తీసుకెళ్లిన ముద్రగడ వంశీ.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

ఇల్లెందుకు చెందిన టిడిపి క్రియాశీలక కార్యకర్త నాగేశ్వరరావుకు యాక్సిడెంట్ మూలంగా రెండు కాళ్లకు గాయాలయ్యాయి. దీని మూలంగా అనేక నెలలుగా ఆసుపత్రిలోనే గడిచింది. దీంతో ఈ విషయాన్ని ఇల్లందు టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ చంద్రబాబు నాయుడుకు లోకేష్ కు సమాచారం అందించడంతో వారు ఫోన్లోనే నాగేశ్వరావుని పరామర్శించారు. గాయం తగ్గిన తర్వాత తమ దగ్గరకు తీసుకురావాలని కోరడంతో నేడు ముద్రగడ వంశీ తన సహచర పార్టీ మిత్రులతో నాగేశ్వరావుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గరికి తీసుకువెళ్లారు. క్రియాశీలక కార్యకర్త నాగేశ్వరరావు ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని, పార్టీ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధైర్యం చెప్పారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపిన ముద్రగడ వంశీని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇల్లందు మండలంలో

నూతనంగా ఎన్నికైన విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబుకు చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. కామేపల్లి సర్పంచ్ గ ఎన్నికైన అజ్మీర బుజ్జిని కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఇల్లందు పట్టణ 1 వార్డు నివాసి బాసాని నాగేశ్వర్రావు కు గత నాలుగు నెలల క్రితం యాక్సిడెంట్ లో తీవ్ర గాయాల పాలై చికిత్స



పొందుతున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఫోన్ ద్వారా పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆ సందర్భంలో మాట్లాడుతూ ఆరోగ్యం కుదుటపడిన తర్వాత ఒకసారి తన దగ్గరికి తీసుకురావాలని ముద్రగడ వంశీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరడంతో చంద్రబాబు ఆదేశానుసారంగా ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అమరావతి సచివాలయంలో నాగేశ్వరరావును కుటుంబ సభ్యులను తీసుకెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ నాగేశ్వరరావు ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పూర్తిగా రెస్ట్ తీసుకోవాలని పార్టీ అండగా ఉంటుందని, ఆర్థికంగా సహాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందిస్తూ పూర్తిగా బాధ్యత తీసుకొని పార్టీ కార్యకర్తలను పార్టీ అభివృద్ధిని ఎప్పటికప్పుడు పార్టీకి తెలియజేస్తూ పర్యవేక్షణ చేసినందుకు అభినందిస్తూ, మునుముందు కూడా ఇలాగే కొనసాగించాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రమేష్ బాబు ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందిస్తూ పార్టీలో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని, ప్రజల కష్టాలను అవసరాలను బాధ్యతగా భావించి పనిచేయాలని ఎప్పుడు ప్రజాక్షేత్రంలో ఉండాలని రమేష్ బాబుకు సూచించారు. కామేపల్లి సర్పంచ్ గా ఎన్నికైన అజ్మీర బుజ్జికి కూడా అభినందనలు తెలుపుతూ ప్రజాక్షే నిత్యం వుంటూ పనిచేయాలని తెలియజేశారు. ముద్రగడ వంశీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ఇంత ప్రత్యేకంగా సమయం ఇచ్చి కార్యకర్తల తో మాట్లాడినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ముద్రగడ వంశీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేసే విధంగా దృష్టి సారించాలని ఈ సందర్భంగా వారు చంద్రబాబును కోరారు. తప్పకుండా రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారని ముద్రగడ వంశీ పేర్కొన్నారు. ఈకార్యక్రమం లో విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు,టీడీపీ సీనియర్ నాయకులు కారు నర్సన్న, దాసరి గోపాలకృష్ణ,గోగ్గేల రాజేష్,బాసాని సుజాత,బాసాని నవీన్,బాసాని సాయి, తమానబోయిన భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.....

**కొల్చారం, సెప్టెంబర్04(అక్షరకలం)**

కొల్చారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అత్యవసర వైద్య చికిత్సలు, ఖరీదైన వైద్య సేవలు అవసరమైన సమయంలో ఈ సహాయం బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా, వారి దరఖాస్తులను పరిశీలించిన అనంతరం మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యపరంగా అండగా నిలిచేందుకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతోందన్నారు. అనారోగ్యంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లభించే ఆర్థిక సహాయం కొంత మేరకు ఊరట కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, అర్హులకు ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామని, ముఖ్యంగా పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వైద్య సహాయాన్ని ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి, యువత అధ్యక్షుడు తునుకులపల్లి సంతోష్ రావు, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, సర్పంచ్‌లు స్వామి, వినోద్ నాయక్, మోహన్, నాయకులు పుర్రె కాంతమ్మ ప్రభాకర్, సిద్ధిరాములు, మహేష్, శ్యామరావు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్రస్వామి వారి ని దర్శించుకున్నరాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,

## ముక్కోటి ఉత్సవాలలోపు ఉత్తర ద్వారా పనులు పూర్తిచేయాలి.

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాద్రి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని శుక్రవారం తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్,భద్రాచలం,పినపాక,అశ్వారావుపేట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, పాయంవెంకటేశ్వర్లు,జ ారేఆదినారాయణలతో కలసిశ్రీసీతారామచంద్రస్వామి వారి



దేవస్థానానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దేవాలయానికి చేరుకున్నారు. మంత్రి పొంగులేటిని భద్రాచలం ఐటీడీఏ పీ.ఓ రాహుల్,ఆలయ ఈ.ఓ దామోదర్, తహసీల్దార్ రవి కుమార్, ఆలయ అధికారులు, అర్చకులు, ఘనస్వాగతం పలికారు. వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, మంత్రి పొంగులేటి సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు. అనంతరం దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పున నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి క్షుణ్ణంగా పరిశీలించారు. చిత్రకూట మండపం పరిసరాలను,గోశాల ప్రాంతాన్నీ,అన్నదాన సత్రం,విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, ఉత్తర ద్వార దర్శనం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మాడవీధులను, పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభివృద్ధికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్స్ ను, ఆర్కిటెక్చర్లను సకాలంలో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ఆదేశించారు. ఈ ఏడాది డిసెంబర్ నెలలో జరిగే ముక్కోటి ఉత్సవాలలోపు ఉత్తర ద్వారా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, వచ్చే ఏడాది ఏప్రిల్ లో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలలోపు అన్ని పనులు పూర్తయ్యాలా చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. అదేవిధంగా వచ్చే ఏడాది 2027 జూన్ - జులై నెలలో జరిగే గోదావరి పుష్కరాల ప్రారంభంలోపు గోదావరి పరివాహక ప్రాంతంలో గల గోదావరి ఘాట్లు నిర్మాణాలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రు. 276 కోట్ల నిధులు ఆలయ పరిసరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా, దశాబ్దాల కాలం పాటు నిర్మాణాలు ప్రతిష్టంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. దక్షిణాయోధ్యగా పేరు గడించిన భద్రాచలం పుణ్యక్షేత్రం ఆలయ అభివృద్ధికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ ఏడాది జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాలలో పాల్గొని ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి వెంట వివిధ శాఖల అధికారులు,ఆలయ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో కాంగ్రెస్ దగాపాలనను నిరసిస్తూ వంటా వార్పులో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల దగా పాలన నిరసిస్తూ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో వందలాది పార్టీ క్రియాశీలక కార్యకర్తలు నాయకులు మహిళా సంఘం నాయకురాళ్లు కలిసి మూడవరోజు శుక్రవారం ఇల్లందు పట్టణంలో జగదాంబ సెంటర్లో నిర్వహించిన వంట వార్పులో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ లు కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల విఫల పాలనపై మాట్లాడుతూ ఎన్నికలకు ముందు హా మీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చాక మాటల మాయాజాలంతో ప్రభుత్వాన్ని నడుపుతూ మహిళలను మోసం చేశారని వారు ఎద్దేవా చేశారు. మహిళల ఓట్లతో అధికారాన్ని దక్కించుకొని అదే మహిళల సంక్షేమాన్ని విస్మరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రతి మహిళకు ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మంది మహిళలకు నెలకు రు.2,500 ఇస్తామన్న హామీ ఏమైంది..!? అని నిలదీశారు. కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం హామీ ఎక్కడ అని..!!? ఇప్పుడు తులం బంగారం తో పాటు పూర్తిగా కల్యాణ లక్ష్మి పథకాన్ని కూడా ఎగవేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధులకు వితంతువులకు దివ్యాంగులకు పెంచుతామన్న పెన్షన్ల మొత్తం ఏమైంది అని ప్రశ్నించారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని కాంగ్రెస్ దగా పాలనకు వ్యతిరేకంగా మొదలైన ఈ ప్రజా ఉద్యమం చల్లారదని 420 హామీల అమలు కోసం బిఆర్ఎస్ పోరాటం ఆగదు అని హెచ్చరించారు. ప్రజల కోసం ప్రశ్నించే గొంతుకగా మహిళల కోసం పోరాడే పార్టీగా బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ముందంజలో ఉంటుందని హెచ్చరిస్తూ మహిళలకు ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి, తిరిగి మహిళలే రాబోయే కాలంలో కచ్చితంగా సరైన గుణపాఠం చెప్పి తీరుతారని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా సీనియర్ ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు లకావత్ దేవిలాల్ నాయక్, టి బి జి కే ఎస్ తెలంగాణ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు సుదర్శనం రంగనాథ్, ఇల్లందు మండల మాజీ అధ్యక్షుడు శీలం రమేష్, మాజీ కౌన్సిలర్లు జెకె శీను, కటకం పద్మావతి, తోట లలిత శారద, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్ - వనపర్తి - నారాయణపేట
నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల

# కృష్ణాష్టమి రోజున విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావం.. గద్వాలలో ఘనంగా స్థాపన దివస్

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) స్థాపన దివస్‌ను పురస్కరించుకుని జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా గద్వాల మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఓం జెండాను ఎగురవేసి స్థాపన దివస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు అల్లూరి ఫణి మోహనరావు మాట్లాడుతూ.. విశ్వహిందూ పరిషత్ 1964లో కృష్ణాష్టమి రోజున బొంబాయిలోని సాందీపని ఆశ్రమంలో స్థాపించబడిందని తెలిపారు. ప్రపంచంలోని హిందువులందరి ఐక్యత, సంక్షేమం కోసం వీహెచ్‌పీ ఆవిర్భవించిందన్నారు. హిందువులంతా ఐక్యంగా ఉన్నప్పుడే సమాజంలో తమ మనుగడను, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోగలమని పేర్కొన్నారు. హిందూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించేందుకు విశ్వహిందూ పరిషత్ నిరంతరం కృషి చేస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు గోసాయి వేణు, బజరంగ్‌దళ్ ప్రముఖ్ తిరుపతి మణి, సేవా ప్రముఖ్ విజయ్ కుమార్, సామాజిక సామరసత ప్రముఖ్ ఆలూరు రాము, సహ ప్రముఖ్ వెంకటేష్, విశేష సంపర్క ప్రముఖ్ మరిడి శ్రీకాంత్, బజరంగ్‌దళ్ భాస్కర్, పట్టణ సహ కార్యదర్శి జనార్ధన్, జిల్లా దుర్గావాహిని ప్రముఖ్ ప్రియంవద, ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ ప్రసన్న, ఆచార్య దేవదాస్, మురళి, మనోజ్ తదితర హిందూ బంధువులు పాల్గొన్నారు.



## గౌతమ్ మోడల్ హై స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు:

### --- విద్యార్థుల నృత్యం, పాటలు, ఆటలు ఆకట్టుకున్నాయి:



**నారాయణపేట, సెప్టెంబర్,04(అక్షర కలం)**

గౌతమ్ మోడల్ హై స్కూల్‌లో ఇటీవల శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం సమయంలో ప్రారంభమైన కార్యక్రమంలో పాఠశాల ఆంగణం రంగులే మారుతూ విద్యార్థుల వినూత్న ప్రతిభ కొనియాడింది. చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో చిన్నకృష్ణునిగా, గోపికలుగా అలంకరించబడుతూ నాట్యాలు, భక్తి గీతాలు మరియు బజారపు ఆటలను ప్రదర్శించడం ద్వారా కలిసికొమ్మెరి సంస్కృతీ పరిచయం చేశారు. ప్రముఖ నృత్యకార్యక్రమాలలో నేటి విద్యార్థుల సమన్వయంతో అవంకారంగా నాటకరూపంలో చూపించబడింది. సంగీత విభాగం విద్యార్థులు శాస్త్రీయ గీతాలు, భక్తిగీతాలతో ప్రదర్శన అందించగా, సంగీత ఉపాధ్యాయుల సహకారం స్పష్టం గా కనిపించింది. కొంతమంది విద్యార్థులు హాస్యాత్మకనటులుగా పాల్గొని పాటలు, ఆటలు ద్వారా ప్రేక్షకుల హాస్యరంజకాన్ని కూడా అందించారు. కార్యక్రమాన్ని పాఠశాల కారస్పాండెంట్ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వర్తించారు. అకాడమిక్ అడ్వైజర్ ముక్తార్, ప్రిన్సిపాల్ శ్రీమతి రాధికా , మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులకు సత్కారాలు తెలిపారు. మరియు ప్రోత్సాహక మాటలు చెప్పారు. ఇంతే కాకుండా, ప్రత్యేక రీతిలో తయారైన సృజనాత్మక షోకేస్, విద్యార్థుల చేతి చేతిండిన బ్యానర్ మరియు కళాశాల వేదికను అలంకరించడంలో తల్లిదండ్రుల సహకారం అందించారు. స్కూల్ ప్రమేయంతో విద్యార్థుల సాంస్కృతిక పరిపక్వతకు దారితీసేలా ఈ తరహా కార్యక్రమాలు ఎప్పుడూ ప్రోత్సాహించబడతాయని, ప్రిన్సిపాల్ శ్రీమతి రాధిక తెలిపారు. ఆమె మాట్లాడుతూ, "విద్యార్థులలో సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి, సంప్రదాయ విలువలను పరిచయం చేయడానికి ఇలాంటి ఉత్సవాలు అవసరం" అన్నారు. కార్యక్రమం చివరలో విజేత విద్యార్థులకు స్ఫూర్తిదాయక బహుమతులు పంపిణీ చేయబడ్డాయి. నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో విద్యార్థులు, ఉపాధ్యారులు మరియు తల్లిదండ్రుల అందరి సహకారాన్ని ప్రశంసించారు.

## విద్యార్థుల విలువైన సమయం వృథా.గ్రంథాలయ సిబ్బంది తీరుపై విమర్శలు

**తాళం కోసం విద్యార్థుల పడిగాపులు..**

**సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం**

**సమయపాలన ఏదీ..? కలెక్టర్ చొరవ తీసుకోవాలని విద్యార్థుల డిమాండ్**

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయం నిర్వహణ తీరుపై విద్యార్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10 గంటలు దాటినా గ్రంథాలయం తాళం తెరుచుకోకపోవడంతో చదువుకునేందుకు వచ్చిన విద్యార్థులు బయటే వేచి చూడాల్సిన



దుస్థితి నెలకొంది. సుమారు గంటకు పైగా సమయం నుంచి గ్రంథాలయం ఎప్పుడు తెరుస్తారోనని విద్యార్థులు పడిగాపులు కాశారు. ప్రతిరోజూ వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు జిల్లా గ్రంథాలయానికి వచ్చి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునేందుకు గ్రంథాలయాన్ని ఆశ్రయించే విద్యార్థులకు సిబ్బంది నిర్లక్ష్యం తీవ్ర ఇబ్బందిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నిర్ణీత సమయానికి గ్రంథాలయం తెరుచుకోకపోవడంతో విలువైన సమయం వృథా అవుతోందని వాపోయారు. ప్రభుత్వ కార్యాలయాల పనితీరులో సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉన్నతాధికారులు పదేపదే సూచిస్తున్నప్పటికీ, జిల్లా కేంద్రంలోని గ్రంథాలయానికే ఈ పరిస్థితి ఎదురుకావడం ఏమిటని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. గ్రంథాలయానికి వచ్చే విద్యార్థుల అవసరాలను పట్టించుకోకుండా తాళం వేసి ఉంచడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఉదయం నుంచే గ్రంథాలయానికి చేరుకుంటున్నారని, ఇలాంటి సమయంలో గ్రంథాలయం సమయానికి తెరవకపోతే తమ చదువుకు తీవ్ర ఆటంకం కలుగుతుందని తెలిపారు. గ్రంథాలయానికి సిబ్బంది హాజరు, తెరిచే సమయం, మూసివేసే సమయంపై అధికారులు పర్యవేక్షణ పెంచాలని కోరారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించి గ్రంథాలయం పనితీరును పరిశీలించాలని, సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవడంతో పాటు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం విద్యార్థులకు ఉపయోగపడేలా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## శ్రీ స్వయంభు కృష్ణస్వామిని దర్శించుకున్న సీఐ దంపతులు

### సద్దలోనిపల్లిలో ఘనంగా కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలు



**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ స్వయంభు కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల సీఐ టంగుటూరి శీను దంపతులు స్వయంభు కృష్ణస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న సీఐ దంపతులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పాండు స్వామి, ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ టంగుటూరి శీను మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న స్వయంభు కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వయంభు కృష్ణస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తి కార్యక్రమాలు నిర్వహించడంతో సద్దలోనిపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లం నరసింహులు, ఎస్సై కొండ శ్రీహరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్టీయూ 80వ వసంతాల వైభవోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (ఎస్టీయూ) 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న 80వ వసంతాల వైభవోత్సవాల గోడపత్రిక పోస్టర్‌ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్, కాళోజీ నారాయణరావు, మగ్దూం మొయినుద్దీన్, రాఘవాచారి, శ్యాంసుందర్‌రావు వంటి ప్రముఖులు పనిచేసిన ఉపాధ్యాయ



సంఘంగా ఎస్టీయూకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఎస్టీయూ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ నెల 27న హైదరాబాద్‌లోని నాగోల్‌లో నిర్వహించనున్న ఎస్టీయూ 80వ వసంతాల వైభవోత్సవాలు ఘనంగా విజయవంతం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఉపాధ్యాయ సంఘాల చరిత్రలో ఎస్టీయూ ఎనిమిది దశాబ్దాల ప్రస్థానం విశిష్టమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు జీ. వేణుగోపాల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు వంట భాస్కర్, కిరణ్, నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు పులిపాటి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. యూనుస్ పాషా, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కృష్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శంకర్ నాయక్, జిల్లా ఆర్థిక కార్యదర్శి విజయభాస్కర్, చెన్నకేశవులు, వెంకటేష్, జయరాజు, శ్రీహరి, కిషోర్ చంద్ర, గౌరీశంకర్, భీమన్న, అయూబ్, సురేందర్‌రావు, నయూమ్, గణేష్ నాయక్, అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల అధ్యక్షులు అన్ని స్థాయిల కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేయాలి...

**డీసీసీ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి ఆదేశాలు..**

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా బంగ్లా కార్యాలయంలో డీసీసీ కమిటీ ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మలిచేటి రాజీవ్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల పరిధిలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ తమ మండలాల్లో పార్టీ




అనుబంధ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, విద్యార్థి కాంగ్రెస్, సోషల్ మీడియా తదితర కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి మండల అధ్యక్షుడు పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పించేలా కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రజాపాలనపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పార్టీకి మరింత ప్రజాదరణ తీసుకురావాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని రాజీవ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీసీసీ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మద్దిలేటి, గట్టు గౌస్, జనరల్ సెక్రెటరీలు శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,సంకపురం రాముడు,మధు నాయుడు, నాగేష్,నర్సిరెడ్డి,నర్సింహులు,టిపిసిసి సోషల్ కో ఆర్డినేటర్ ధరూర్ రవి,నూతన మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## భక్తిశ్రద్ధలతో ఘనంగా అన్నదానం

**గద్వాల టౌన్ అక్షరకలం:**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం సద్దలోనిపల్లి గ్రామంలో శుక్రవారం స్వయంభు కృష్ణాష్టమి సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.గద్వాల మండలం బీరెల్లి గ్రామానికి చెందిన గౌని సర్వార్‌రెడ్డి మొదటి వర్ధంతిని పురస్కరించుకుని బీరెల్లి గ్రామ సర్పంచ్ కవిత రాధాకృష్ణారెడ్డి, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వయంభు కృష్ణస్వామి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించి భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా భక్తులు స్వయంభు కృష్ణస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్వార్‌రెడ్డి జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించడం పట్ల భక్తులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కవిత రాధాకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను అభినందించారు. అన్నదాన కార్యక్రమంతో సద్దలోనిపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లం నరసింహులు, అర్చకులు పాండు స్వామి, జి.యుగంధర్ రెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



## గద్వాలను కరువు జిల్లాగా ప్రకటించండి. సిపిఎమ్ డిమాండ్

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

జోగులాంబ గద్వాల జిల్లాలో కరువు జిల్లాగా ప్రకటించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సిపిఎమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. శ్రీరామ్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో జీకే ఈదన్న అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులు పంటలకు ప్రత్యామ్నాయ పరిరక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో ప్రాజెక్టులు రిజర్వాయర్లు నిర్మించినప్పటికీ పాలకులు,అధికారుల నిర్లక్ష్యం వల్ల వరద నీరు సైతం సక్రమంగా వినియోగించుకునే పరిస్థితులు లేవన్నారు.ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోతున్న బిజెపి చట్ట సభలలో ప్రజాస్వామ్య వ్యతిరేక బిల్లులు ఆమోదించుకోవడానికి,ప్రతిపక్ష ఎంపీ లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేసి పార్టీలోకి చేర్చుకుంటున్నదని విమర్శించారు.బీజేపీ అనుసరిస్తున్న నిరంకుశ విధానాల వల్ల విసిగిపోయిన యువతరం ప్రజాస్వామ్య ఉద్యమాలు చేస్తుంటే, వారిని సైతం అణచివేస్తున్నదని విమర్శించారు.దేశంలో తీవ్ర ఉపాధి సమస్యలు పెరుగుతుంటే,వృద్ధి రేటు ఏ విధంగా పెరిగిందో బిజెపి నాయకులు బహిరంగ చర్చకు రావాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు,సమాజం లోని వివిధ సామాజిక వర్గాలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయడం లేదని విమర్శించారు.హామీలు అమలు చేయకపోగా పేద రైతుల భూములను అక్రమంగా 22 ఏ లో చేర్చి రైతాంగాన్ని గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా సిపిఎమ్ జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లాలో రైతుల పట్టా భూములను కొంతమంది అధికారులు లంచాలు తీసుకొని ఎటువంటి విచారణ చేయకుండా వేరే వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్ చేస్తున్నారని విమర్శించారు.జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో వరుసగా వైద్యుల నిర్లక్ష్యం వల్ల వైద్యం వికటించి పేదలు మరణిస్తున్న అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు.రాజకీయ ప్రతినిధుల అండతో ఏళ్ల తరబడి బదిలీ కాకుండా అక్రమాలకు,రోగుల చావులకు కారణం అవుతున్న వైద్యాధికారులను తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ప్రైవేటు పాఠశాలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న అధికార యంత్రాంగం కనీసం ఆ వైపు చూడటం లేదని విమర్శించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లకు కలెక్టర్ నిధుల నుండి వేతనాలు ఇచ్చే అవకాశం ఉన్నా,అధికార యంత్రాంగం అత్యంత నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జిల్లా స్థాయిలో అధికార యంత్రాంగం తమ పరిధిలో సమస్యలను పరిష్కారం చేయడానికి అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు.ప్రజా సమస్యల పట్ల అధికారుల ధోరణిని మార్చుకోకపోతే ప్రజలను సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు,జీ.రాజు,వీవీ నరసింహ, మద్దిలేటి,ఉప్పేర్ నరసింహ,నర్మదా పాల్గొన్నారు.



# రెడ్డిల నిరసన దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

## బిబిరెడ్డిల ధర్నా విజయవంతానికై పిలుపు.

**రాయికల్ సెప్టెంబర్ 4(అక్షర కలం):**

రాయికల్ పట్టణ శివాజీ విగ్రహం వద్ద మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు చింతలపెల్లి గంగారెడ్డి ఆధ్వర్యంలో రెడ్డిల నిరసన దీక్ష పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతలపెల్లి గంగారెడ్డి మాట్లాడుతూ రెడ్డి జేఏసీ ,రెడ్డి ఐక్యవేదిక, రెడ్డి జాగృతి,రెడ్డి సంఘం తెలంగాణ రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో తేది 8-9-2026 మంగళవారం రోజున హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్నటువంటి నిరసన దీక్ష కార్యక్రమానికి మండలంలోని రెడ్డి సోదరి సోదరిమణులందరూ తరలివచ్చి



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు. రెడ్డి ల డిమాండ్లు అయినటువంటి 1000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని, రైతు బీమా ను ప్రభుత్వం కొనసాగించాలని గత ప్రభుత్వం రెడ్డి హాస్టల్ కొరకు బుద్వేల్ లో కేటాయించిన 15 ఎకరాల భూమిని ఈ ప్రభుత్వం క్యాన్సల్ చేసినా అట్టి భూమిని అక్కడనే రెడ్డి బంధువులకు ఇవ్వాలి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను ప్రభుత్వం అన్ని విభాగాలలో అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో నేటి రాజేందర్రెడ్డి ,ఏలేటి రాజేందర్రెడ్డి ,గడ్డం దీపక్ రెడ్డి ,కుంబాల శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి తిరుపతిరెడ్డి, అంబాల శివకుమార్ గడ్డం, గంగారెడ్డి ,యుద్ధం సుధీర్ రెడ్డి ,కొల్ల కృష్ణారెడ్డి ,కురుమ మల్లారెడ్డి, పాతూరి జలపతి రెడ్డి ,జిల్లాల చిన్న మల్లారెడ్డి, నాగిరెడ్డి రవీందర్ రెడ్డి ,పాతూరి రమాపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి దమ్మ గంగారెడ్డి ,కొయ్యడు మని కుంభాల సంతోష రెడ్డి, బేటి సత్యం రెడ్డి, బుచ్చిరెడ్డి గడ్డం, జంగారెడ్డి మంతెన రవీందర్ రెడ్డి ,దొంగ హరికృష్ణ రెడ్డి లు పాల్గొన్నారు




## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా 35 మంది ఎంపిక

**కరీంనగర్, సెప్టెంబర్ 4 ( అక్షర కలం ):**

2026-27 విద్యా సంవత్సరానికి కరీంనగర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు 35 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎంపికైనట్లు డీఈఓ చైతన్య జైనీ తెలిపారు. విద్యార్థుల అభ్యసన ఫలితాల మెరుగుదల, వినూత్న బోధనా పద్ధతులు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పాఠశాల అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు తెలిపారు.

## ఉనికి కోసమే కౌశిక్ రెడ్డి ఆరాటం

**వీణవంక, ఆగస్టు 4 ( అక్షర కలం ):**



ఉనికి కోసమే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరాటపడుతూ డ్రామాలు ఆడుతున్నాడని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి విమర్శించారు. మండల కేంద్రం లో అయన మాట్లాడారు.- సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, 500 బోనస్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు, రైతులకు 500 బోనస్, రైతు భరోసా, రుణమాఫీ, నిరుద్యోగులకు 67వేల ఉద్యోగాలు లాంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజల మనసును కాంగ్రెస్ ప్రభుత్వం గెలుసుకుందని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తీసుకొచ్చింది గుండు సున్నా అని అన్నారు. ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు..

# రియల్ ఎస్టేట్ బ్రోకర్కు రోజులు దగ్గర పడ్డాయి..

## కాంగ్రెసు ను ఖతం చేసేందుకే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరిండు

## చంద్రబాబు డైరెక్షన్ లో రేవంత్ రెడ్డి పాలన చేస్తున్నాడు.

## బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి..

జగిత్యాల/ పెంబట్ల గ్రామ శివారు నుండి రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు బీ ఆర్ ఎస్ జెండాలు పట్టుకొని.. ప్రభుత్వానికి వ్యతిరేకం గా నినాదాలు చేస్తూ..జై తెలంగాణ.. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినదిస్తూ.. వందలాది మంది



బీవర్ ఎస్ నాయకులు, కార్యకర్తల భారీ ర్యాలీ..

రోడ్డు పై వంటా వార్పులో పాల్గొని..రోడ్డు పై బైఠాయించిన

నాయకులు..

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు లో వైఫల్యాన్ని నిరసిస్తూ బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం సారంగాపూర్ మండలం లోని పెంబట్ల గ్రామంలో నిరసన ర్యాలీ



నిర్వహిచారు. మహిళలకు రూ.2500,, కళ్యాణ లక్ష్మీ, కెసిఆర్ కిట్, విద్యార్థులకు స్కూటీలు ఇవ్వని ప్రభుత్వ వైఖరికి నిరసన గా బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్ స్థానిక బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి నిరసన ర్యాలీ, వంటా వార్పు లో పాల్గొన్నారు. రోడ్డు పై వంటలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ వెయ్యి రోజుల పాలన సంబురాలు ఎందుకు చేసుకుంటున్నరో చెప్పాలని.. బీడీ కార్మికులకు పెన్షన్ ఇవ్వనందుకా.. పెన్షన్ 2000 నుండి 4000 లకు పెంచుతామని మాట తప్పినందుకా. మహిళలకు రూ.2500 ఇస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చనందుకా..అని నిలదీశారు. దేవుడి కండువా కప్పుకొని అభివృద్ధి చేస్తున్న అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే ఎందుకు రోడ్లు మరమ్మత్తు చేయడం లేదని అన్నారు. గత ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని. ఎమ్మెల్యే కనీసం బస్సు స్టాప్ ఏర్పాటు చేయలేదనీ విమర్శించారు. దశాబ్దకాలం కేసీఆర్ అన్ని అన్ని వర్గాల ప్రజలకు అడగకుండా నే వరాలు ఇచిన దేవుడు..అబద్దాల హామీలతో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డిని గద్దె దించేందుకు ప్రజలను చైతన్యమై, కేసీఆర్ అధికారంలోకి తీసుకువస్తేనే ప్రజలకు న్యాయం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో రెండు వందల పెన్షన్ ఇస్తే, కేసీఆర్ పెన్షన్ పదింతలు చేసి, 2000 పెన్షన్ ఇచ్చారని, దేశంలో ఎక్కడా లేని విధంగ బీడీ కార్మికులకు 2000 పెన్షన్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి 2000 పెన్షన్ నాలుగు వేలు ఇస్తామని చెప్పి వెయ్యి రోజులు గడుస్తున్న ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వలేదని అన్నారు పెన్షన్ దరఖాస్తులు తీసుకుంటూ చెత్త బుట్టలో వేస్తున్నారని, పెన్షన్ ఇవ్వాలనే చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం దగ్గర డాటా లేదా దరఖాస్తులు తీసుకోవాల్సిన అవసరం ఉంది అని ప్రశ్నించారు. కెసిఆర్ వృద్ధులకు ఆసరాగా నిలిచేందుకు పెద్ద కొడుకులా పెన్షన్ 200 నుండి 2000 పెంచారు. వికలాంగుల పెన్షన్ 2000 నుండి 4000 లకు పెంచారు.రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారు..మహిళలు రేవంత్ రెడ్డి కి గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉంది అని హెచ్చరించారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక

**వీణవంక, ఆగస్టు 4 ( అక్షర కలం ):**



తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు వీణవంక మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. చల్లూరు ఎంపీపీఎస్ ఉపాధ్యాయిని గోలి వసుమతి, గన్ముకుల మోడల్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు కందుగుల రవి ఈ పురస్కారాలను అందుకున్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వీరికి అవార్డులను ప్రధానం చేశారు. మండల విద్యాధికారిణి శోభారాణి మరియు ఉపాధ్యాయలు శుభాకాంక్షలు తెలిపారు...

## రక్త సంబంధిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సోమాజిగూడ యశోద ఆసుపత్రి వైద్యుడు విక్రమ్ కుమార్

**జగిత్యాల సెప్టెంబర్ 4 (అక్షర కలం)**

రక్త సంబంధిత వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని హైదరాబాదులోని సోమాజిగూడ యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ క్లినికల్ హేమటాలజిస్ట్ ,బిఎంటి ఫిజీషియన్ డాక్టర్ జి .విక్రమ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో రోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో వైద్యుడు విక్రమ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ యువ గర్భిణీని ఇటీవల యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రాణాంతక రక్త సంబంధిత వ్యాధి నుంచి కాపాడి చికిత్స అందించామన్నారు .ప్లాస్మా పేరాసిస్ అనేది శరీరం అంతా చిన్న చిన్న గడ్డలు ఏర్పడే అరుదైన రక్త సంబదిత వ్యాధి అని పేర్కొన్నారు. దీనివల్ల ప్లేట్లెట్లు తీవ్రంగా తగ్గి ఎర్ర రక్త కణాలు నాశనం అవుతాయన్నారు. తద్వారా మెదడు, కిడ్నీలు, గుండె వంటి ముఖ్యమైన అవయవాలకు నష్టం జరుగుతుందన్నారు. ఇలాంటి చికిత్సలను అధునాతన డయాగ్నస్టిక్స్ సౌకర్యాలతో చికిత్స అందిస్తున్నట్లు వివరించారు .యశోద గ్రూప్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా నాణ్యమైన వైద్య సేవలను అందిస్తుందన్నారు. హైదరాబాదులోని సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్పేట, హైటెక్ సిటీలో నాలుగు సొంత ఆసుపత్రులు కలిగి ఉండి నాలుగు వేల పడకలతో అన్ని రకాల అరుదైన ,క్లిష్టమైన వైద్య సేవలకు కేంద్రంగా నిలిచిందని వివరించారు. ఈ సమావేశంలో సీనియర్ మేనేజర్ సుధీర్ రెడ్డి, మేనేజర్ హరీష్ రెడ్డి, ఉన్నారు.




## స్వాతంత్ర సమరయోధుడు కవి రచయిత రిపోర్టర్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు



పిట్టల వెంకట నరసయ్య ముదిరాజ్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ మరియు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు , స్వాతంత్ర్య సమరయోధులు , ప్రముఖ రచయిత , జర్నలిస్టు , హైదరాబాద్ మాజీ మేయర్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలను త్రీ టౌన్ బోసు బొమ్మ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు . తొలుతా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ముదిరాజ్ కులస్తులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు . ఈ తరం ముదిరాజ్ పిల్లలు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు . ఆయన 1957 -- 1958 సంవత్సరానికి హైదరాబాద్ నగర మేయర్ గా పనిచేశారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు గోల్కొండ అంజయ్య ముదిరాజ్ , ములకలపల్లి సంగమేశ్వర రావు ముదిరాజ్ , ప్రధానపు రామనాథం ముదిరాజ్ , నార్ల మల్సూరు ముదిరాజ్ , నర్ల శ్రీనివాసు ముదిరాజ్ , ఉద్యోగ సంఘాల అధ్యక్షులు అక్కి కోటయ్య ముదిరాజ్ , చింతల వెంకన్న ముదిరాజ్ , చెన్నై బోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్ , పోతుల నరసింహారావు ముదిరాజ్ , అంతటి రమేష్ ముదిరాజ్ , ఎరకల రమేష్ ముదిరాజ్ , పండుగ కోటేశ్వరావు ముదిరాజ్ , అరిగే నాగేశ్వరావు ముదిరాజ్ , గణపారపు వెంకటేశ్వర్లు , దుస్సా శ్రీను ముదిరాజు తదితరులు పాల్గొన్నారు .

## రుద్ర శివ సాంస్కృతిక సంస్థ ద్వారా జాతీయ ప్రతిభా పురస్కారాన్ని అందుకోనున్న నెల్లుట్ల రవీందర్ రావు : ముఖ్య అతిథిగా తెలంగాణ శాసనసభ సహాయ కార్యదర్శి బేతి వీరారెడ్డి:

**హైదరాబాద్ కరస్పాండెంట్: ( అక్షర కలం: సెప్టెంబర్ 4 )**

రుద్ర శివ సాంస్కృతిక సంస్థ 13వ వార్షికోత్సవాల సందర్భంగా రుద్ర శివ సాంస్కృతిక సంస్థ హైదరాబాద్ వారి ద్వారా ఇవ్వనున్న జాతీయ ప్రతిభా పురస్కర అవార్డును నెల్లుట్ల ఫౌండేషన్ అధ్యక్షులు," అనసూయమ్మ లక్ష్మారావు" గార్ల కళాపీఠం వ్యవస్థాపకులు అయిన నెల్లుట్ల రవీందరావు గారికి బహుకరిస్తున్నట్లు రుద్ర శివ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ఇమ్మనేని శివ నారాయణ ఒక ప్రకటన ద్వారా మీడియాకు తెలియజేశారు. ఈనెల 7వ తేదీ సోమవారం నాడు సాయంత్రం 8 గంటలకు హైదరాబాద్ త్యాగరాయ గాన సభ వేదికగా ఈ జాతీయ ప్రతిభ పురస్కార అవార్డు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు శివ నారాయణ పేర్కొన్నారు ఈ జాతీయ ప్రతిభా పురస్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సకల కళా విశారధుడు, తెలంగాణ రాష్ట్ర శాసనసభ సహాయ కార్యదర్శి గౌరవనీయ బేతి వీరారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.




## భక్తిశ్రద్ధలతో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గద్వాల టౌన్ అక్షరకలం:**

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గద్వాల పట్టణంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా పట్టణంలోని శ్రీకృష్ణ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటా పండుగ సందడి నెలకొంది. తల్లిదండ్రులు తమ చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించి మురిసిపోయారు. చిన్నారుల కృష్ణుడి వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇంట్లోకి చిన్ని కృష్ణుడు అడుగుపెట్టినట్లుగా భావిస్తూ, చిన్నారి పాదాల ముద్రలను ఇంటి గుమ్మం నుంచి పూజా మందిరం వరకు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులంతా కలిసి భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలను జరుపుకున్నారు.సదనంపల్లి గ్రామంలోని స్వయంభూ శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, అలంకరణలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.అనంతరం గద్వాల పట్టణంలో శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహంతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణ నామస్మరణతో పట్టణాన్ని మార్మోగించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా కోలాటాలు ఆడుతూ ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులు, మహిళలు, యువత, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొని భక్తిని చాటుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా గద్వాల పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, భజనలు, ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతో పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీకృష్ణుని దర్శనం కోసం భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలకు తరలిరావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



## నీట్‌లో మెరిసిన రాయికల్ విద్యార్థులు.. వైద్య విద్యకు రెండు ప్రభుత్వ సీట్లు

**రాయికల్, సెప్టెంబర్ 4(అక్షర కలం):**

రాయికల్ మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు నీట్-2026లో ప్రతిభ చాటి ప్రతిష్టాత్మక వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. రాయికల్ పట్టణం కేశవనగర్‌కు చెందిన సాంబారు మణికంఠ 458 మార్కులు సాధించి కరీంనగర్ ప్రతిమ మెడికల్ కాలేజీలో ప్రభుత్వ సీటు పొందాడు. పదో తరగతి వరకు ప్రగతి పాఠశాలలో, ఇంటర్మీడియట్‌ను హైదరాబాద్‌లో పూర్తి చేశాడు.అదే విధంగా ఒడ్డెలింగాపూర్ లోక్యనాయక్ తండాకు చెందిన భూక్యా అక్షర నీట్‌లో 499 మార్కులు సాధించి ఎస్టీ కేటగిరీలో రాష్ట్ర స్థాయిలో 35వ ర్యాంకు, జనరల్ కేటగిరీలో 1157వ ర్యాంకు సాధించి హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు కైవసం చేసుకుంది. పదో తరగతి వరకు మానస ఉన్నత పాఠశాలలో 10/10 జీపీఏ, ఇంటర్‌లో 975 మార్కులు సాధించిన ఆమె చిన్ననాటి నుంచే డాక్టర్ కావాలనే లక్ష్యంతో కృషి చేసి ఈ ఘనత సాధించింది.విద్యార్థుల విజయంపై స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.





SAMBARU MANIKANTA
15-12-2025

అక్షర కలం
తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ - మంచిర్యాల

# అక్రమ పశువుల తరలింపుపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

## 57 పశువులు, 5 వాహనాలు సీజ్...11 మంది అరెస్ట్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04:**





రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు నేతృత్వంలో టాస్క్ ఫోర్స్, నార్కోటిక్ టీమ్ పోలీసులు అక్రమ పశువుల తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, తనిఖీలు నిర్వహించగా, జిల్లాలోని మందమర్రి, తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాలను, పశువులను, నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

**మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో...**

కౌటాల నుంచి జగిత్యాల జిల్లా రాజారాంపల్లి మార్కెట్ కు పశువులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో మందమర్రి పట్టణంలోని టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా 3 మహీంద్రా క్యాంపర్ వాహనాలను అడ్డుకుని, తనిఖీ చేయగా, వాటిలో 13 ఆవులు, 17 దూడలు కలిపి మొత్తం 30 పశువులు ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో 3గురు డ్రైవర్లు, 4గురు సహాయకులు మొత్తం 7 మందిని అదుపులోకి తీసుకుని 3 వాహనాలు, 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామానికి చెందిన 3గురు డ్రైవర్లు నక్క రాజ్ కుమార్ (26), షేక్ అహ్మద్ (36), సుంకె కుమార్ (37), 4గురు సహాయకులు షేక్ షఫీ (28), షేక్ షాహీద్ (21), ఒరగంటి రాజ్ కుమార్ (26), తాండ్ర శ్రీనివాస్ (39) లు కలరు.

**తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో...**

బెజ్జూర్ గ్రామం నుంచి రాజారాంపల్లి మార్కెట్ కు పశువులను తరలిస్తున్నారన్న సమాచారంతో జిల్లాలోని తాళ్లగురిజాల గ్రామంలో దాడి నిర్వహించారు. ఈ దాడిలో 2 మహీంద్రా క్యాంపర్ వాహనాల్లో 20 ఆవులు, 7 దూడలు కలిపి 27 పశువులు గుర్తించారు. 2 డ్రైవర్లు, 2 సహాయకులు కలిపి 4 మందిని అదుపులోకి తీసుకుని, 2 వాహనాలు, 2 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామానికి చెందిన 2 డ్రైవర్లు ఎస్కే అయూబ్ (30), ఎస్కే ఇర్ఫాన్ (30), 2 సహాయకులు సయ్యద్ ఇర్ఫాన్ (35), సయ్యద్ ఫర్హాన్ (30) లు కలరు. రెండు ఘటనల్లో కలిపి మొత్తం 57 పశువులు, 5 మహీంద్రా క్యాంపర్ వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని,11 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి, వాహనాలు, ఫోన్లు, పశువులను సంబంధిత ఎస్హెచ్ఓ లకు అప్పగించారు.

# చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలి



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04:**

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజీఈజేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి పిలుపునిచ్చారు. చలో హైదరాబాద్ కార్యక్రమం సన్నాహాల్లో భాగంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవన్ లో టిజిఈజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమానికి జిల్లా నుంచి పెద్దఎత్తున ఉద్యోగులు తరలిరావాలని కోరారు. జిల్లా నుంచి కనీసం 5 వేల మందికి తగ్గకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పాల్గొని, చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి, చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సమావేశంలో టిజిఈజేఏసి జిల్లా కో-చైర్మన్లు పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ బొడ్డు శ్రావణ్ కుమార్, అత్తే సుధాకర్, వైస్ చైర్మన్లు సూరినేని గంగాధర్, నాగుల గోపాల్, కార్యదర్శులు నడిమెట్ల సత్యనారాయణ, తంగళ్లపల్లి తిరుపతి, ఎస్ ప్రభు, టీజీవో, టీఎన్జీవో నాయకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యా పరిపాలనలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు విశిష్ట ప్రతిభా పురస్కారం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04:**



విద్యా పరిపాలనలో విశిష్ట ప్రతిభా పురస్కారం--2026 కు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగిత రాణా ఉత్తర్వులు జారీ చేశారు. 2026--27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు, పెంపు లక్ష్య సాధనలో మంచిర్యాల జిల్లా విశిష్ట ప్రతిభ కనబరిచింది. 2025--26లో 43 వేల 72 మంది విద్యార్థులు ఉండగా, 2026--27లో ఈ సంఖ్య 45 వేల 626కు పెరిగి 2 వేల 554 మంది అదనంగా చేరారు. 2024--25తో పోలిస్తే రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు 10.34 శాతం పెరిగింది. జిల్లాలోని 282 ప్రభుత్వ పాఠశాలలలో 10 శాతానికి పైగా అదనపు నమోదు సాధించగా, మందమర్రి, నస్పూర్, జైపూర్, హాజీపూర్, భీమారం మండలాలలో 10 శాతానికి పైగా నమోదు పెరిగింది. అలాగే 2026--27లో 4 వేల 346 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను వీడి ప్రభుత్వ పాఠశాలలలో చేరడం ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి చంద్రయ్య, విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఐఎస్, సిసిఓలు, సిఆర్పిల సమన్వయంతో చేపట్టిన కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణ, సమష్టి కృషి ఈ విజయానికి దోహదపడింది. సెప్టెంబర్ 5న కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ పురస్కారం మంచిర్యాల జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖతో పాటు మంచిర్యాల జిల్లాకు రాష్ట్రస్థాయిలో లభించిన విశిష్ట గుర్తింపు.

# ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ



**మందమర్రి, సెప్టెంబర్ 04 అక్షర కలం:**

ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహమ్మద్ అబిద్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఏరియాకు చెందిన నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా అధ్యక్షుడు నందిపాటి రాజ్ కుమార్ మాట్లాడుతూ, ముందుగా అబిద్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీకి చెందిన చంటి రమేష్ – మల్లేశ్వరి దంపతులు ఇటీవల మరణించగా, వారి ఇద్దరు సంతానం తమ తల్లిదండ్రులను కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో మిగిలారని, అబిద్ జన్మదినం సందర్భంగా సొసైటీ ఆధ్వర్యంలో వారికి నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో సైతం ఈ కుటుంబానికి తమ సొసైటీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అబిద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పృథ్వి, మధు, ఎండి జావిద్ పాషా, పాల్గొన్నారు.

# ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04:**



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల ఈవిఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్వారీల ఓవర్లోడ్ టిప్పర్లతో వాహనదారులకు ముప్పు!

**కంకర చిందిస్తూ దూసుకెళ్తున్న భారీ వాహనాలు**

**అధికారుల పర్యవేక్షణ లేదంటూ కౌన్సిలర్ నరసింహ మండిపాటు**





మేడ్చల్, సెప్టెంబర్ 4 (అక్షరకలం): ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలో క్వారీలకు సంబంధించిన టిప్పర్లు పరిమితికి మించి భారీ లోడ్లతో రాకపోకలు సాగిస్తుండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 17వ వార్డు కౌన్సిలర్ దాది నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు. రాక్ సాండ్, ఐజియం తదితర క్రషర్ల నుంచి అధిక లోడ్లతో వెళ్తున్న టిప్పర్లపై సంబంధిత అధికారులు సరైన పర్యవేక్షణ చేయడం లేదని ఆయన ఆరోపించారు. టిప్పర్ల నుంచి కంకర రోడ్డుపై చిందడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే ఇలాంటి ఘటనల్లో ప్రాణనష్టం జరిగిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. బండమాదారం, శ్రీరంగవరం, నూతన్‌కల్ గ్రామాల ప్రజలు ఎల్లంపేట్, మేడ్చల్ ప్రాంతాలకు నిత్యం ఇదే మార్గంలో రాకపోకలు సాగిస్తుండటంతో రహదారి భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. వాహన సామర్థ్యానికి మించి లోడ్లు వేయకుండా, క్రషర్ మెటీరియల్ రోడ్డుపై పడకుండా టార్పాలిన్‌తో కప్పి తరలించాలని టిప్పర్ యజమానులు, డ్రైవర్లకు సూచించారు. క్రషర్ యాజమాన్యానికి చెప్పినా ఫలితం లేదు: టిప్పర్లలో అధిక లోడ్లు తరలించకుండా, రోడ్డుపై కంకర పడకుండా చర్యలు తీసుకోవాలని క్రషర్ యాజమాన్యంలోని పూర్ణచందర్‌కు గ్రామస్తులు పలుమార్లు విజ్ఞప్తి చేసినా స్పందన లేదని ఆరోపించారు. ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?: ఓవర్‌లోడ్ టిప్పర్లపై మైనింగ్, రవాణా, పోలీస్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని దాది నరసింహ డిమాండ్ చేశారు. టిప్పర్ల లోడ్ సామర్థ్యాన్ని తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై జరిమానాలు, కేసులు నమోదు చేయడంతో పాటు రహదారిపై కంకర పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టి, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న ఓవర్‌లోడ్ టిప్పర్ల రాకపోకలకు తక్షణమే అడ్డుకట్ట వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కొండా సురేఖ బర్తరఫ్ ను ఖండిస్తూ కళ్లకు గంతలతో నిరసన

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04:**



రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను మంత్రి పదవి నుండి తొలగించడాన్ని ఖండిస్తూ, శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో ఉన్న జగ్గారెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంటి రెడ్డి సామాజిక వర్గ నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పదవులు అనుభవిస్తూ, పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలు చేసినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోని కాంగ్రెస్ అధిష్టానం, బీసీ బిడ్డ అయిన కొండా సురేఖపై తనకు సంబంధం లేని తన బిడ్డ వ్యాఖ్యల పట్ల చర్యలు తీసుకోవడం అమానుషమన్నారు. రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామని తెలిపారు. సామాజిక న్యాయం తమతోనే సాధ్యమవుతుందని, బీసీలకు కాంగ్రెస్ లోనే అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న పార్టీ, నేడు బీసీ సమాజానికి సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా కొండా సురేఖపై తీసుకున్న బర్తరఫ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కొండా సురేఖకు బాసటగా నిలుస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహించడానికి బీసీలుగా, బీసీ సంఘాలుగా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, అంజయ్య, గగ్గూరి రాజన్న లు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో మత సామరస్యాన్ని కాపాడాలి

**శాంతియుత గణేష్ ఉత్సవాలే లక్ష్యం**

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు...**

**జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04:**

గణపతి నవరాత్రి ఉత్సవాలను మతాలకు అతీతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు కోరారు. చెన్నూరు టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం స్థానిక మార్వాడి భవన్ లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏసీపీ వెంకటేశ్వర్లు హాజరై, మాట్లాడుతూ, సెప్టెంబర్ 14 నుండి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ, గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటుకు ముందుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. డీజే లు, సౌండ్ సిస్టమ్ ల వినియోగానికి సంబంధించి అమల్లో ఉన్న నిబంధనలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా మత సామరస్యానికి ఎలాంటి భంగం కలగకుండా అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో వ్యవహరిస్తూ, పోలీసులకు సహకరించాలని కోరారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వాటిని స్వయంగా పరిష్కరించుకునే ప్రయత్నం చేయకుండా వెంటనే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని, పోలీసుల సహకారంతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వహించే శాంతి యాత్రలో శాంతిభద్రతల పరిరక్షణకు యువత, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు. నిబంధనల ప్రకారం క్రమ పద్ధతి పాటిస్తూ, ర్యాలీని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో చెన్నూరు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, సీఐ బన్సీలాల్, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, కౌన్సిలర్లు అజీమ్, సంతోష్, కో-ఆప్షన్ సభ్యులు సాధనబోయిన కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పెద్దింటి శ్రీనివాస్, బ్రహ్మయ్య, శాంతి కమిటీ నాయకులు బి జనార్దన్ రావు, బొల్లంపల్లి లక్ష్మీరాజ గౌడ్, పట్టణంలోని వివిధ కుల సంఘాల నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955